


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 78 | వెల : 4 | సోమవారం 03 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

### రూ. 550 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు

# శంకుస్థాపనలు చేసిన రేవంత్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 02:వనపర్తి జిల్లా :** కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రూ.550 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం,మండలాల్లో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భావన నిర్మాణానికి రూ.203.95 కోట్లతో,నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, వనపర్తి నియోజ కవర్గంలో



గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 22.67 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వంలోనే కళలకు అధిక ప్రోత్సాహం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ :**కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సపించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు..హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,ఈ క్రమంలోనే నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని.. ఈ వార్డులను ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం చేశారు.నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లుగానే ఆధ్యాత్మికంగా కూడా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ భక్త రామదాసు జయంతి ఉత్సవాల కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు 600 మందికి పైగా సంగీత కళాకారులు పాల్గొన్నారని వివరించారు. ఈ కార్రృమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి బ్రహ్మోత్సవాలు..

## అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం..



**యాదాద్రి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు రెండో రోజు దివారం కొనసాగుతున్నాయి. ఉదయం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈరోజు సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం, హావనము తదితర పూజలు అర్చకులు నిర్వహించనున్నారు. ఆదివారం సెలవు దినం, మరోవైపు బ్రహ్మోత్సవాలు కావ డం తో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. క్యూ లైన్లలో నిలుచుని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటున్నారు.కాగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రధానాలయానికి స్వర్ణ విమాన గోపురం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు మరింత శోభను సంతరించుకోనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వస్తివాచనం, అంకురారోపణం కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం నుంచి 6వ తేదీ వరకు వరుసగా ధ్వజారోహణం, దేవతాహ్వానం, వేదపారాయణ, హవన, అలంకార సేవలు జరుగుతాయి. 7వ తేదీన ఎదుర్కోలు, 8న లక్ష్మీనరసింహస్వామి తిరు కల్యాణోత్సవం, 9న దివ్య విమాన రథోత్సవం, 10న శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం, 11న శతఘటాభిషేకం, శృంగారడోలోత్సవం, ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు ఉంటాయి.

## సమస్యంతా కిషన్ రెడ్డితోనే..

# సీఎం సంచలన ఆరోపణలు..

**మోడీ మంచోడే కానీ..**
**కిషన్ రెడ్డిపై రేవంత్ సంచలనం**




**వనపర్తి, మార్చి 2:** సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుం టున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్-ఎల్‌బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్లు పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణలో ఇచ్చింది రెండు ఉద్యోగాలేనని.. ఒకటి కిషన్ రెడ్డిది.. రెండోది బండి సంజయ్‌కి అని సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాకుండానే తమను దిగిపో మ్మంటున్నారని.. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారంటూ విమర్శలు గుప్పించారు.వరంగల్ ఎయిర్‌పోర్టును తాతమే తెచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని.. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోకి.. రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్ రెడ్డి ఏం చేశారని సీఎం నిలదీశారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం కావడం కడుపు మంటగా ఉందా.. అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తన కాళ్లలో కట్టెలు పెట్టే పని చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మెట్రో, ఆర్ఆర్ఆర్ విస్తరణను అడ్డుకున్నది కిషన్ రేడ్డే అని మరోసారి ఆరోపించారు సీఎం. ఎంపీలందరితో కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.'కిషన్ రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం దర్యాప్తు సంస్థల పేరుతో బెదిరింపులకు పాల్పడుతారు. మేం భయపడం.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**మహిళలకు ఏపీ సీఎం**


## శుభవార్త..



**అమరావతి :** మహిళలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో శుభవార్త అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఈనెల 8వ తేదీ నుంచి కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. 90 రోజుల పాటు 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వబోతున్నారు. ఈ శిక్షణ కేంద్రాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. బడ్జెట్‌లో తల్లికి వందనం పథకం విషయంలో కూడా ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించిన సంగతి తెలిసిందే.

### సీఎం రేవంత్ రెడ్డికి

### కేంద్ర మంత్రి చురకలు



**హైదరాబాద్, మార్చి 02:** వరంగల్‌లోని మామునూరులో ఎయిర్ పోర్ట్ క్లియరెన్స్‌కు కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ నేపథ్యంలో ఆ క్రెడిట్ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనంటూ ఆ పార్టీ అగ్రనేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాంటి వేళ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన చురకలంటించారు. తెలంగాణ సీఎం రేవంత రెడ్డి కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లు ఉన్నారన్నారు.

# ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకండి..

## సీఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాశారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా హరీష్ రావు పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్ లో సీఎం రేవంత్ తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలివ్వాలని సూచించారు. ఆ లేఖలో హరీష్ రావు ఈ మేరకు.. "బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధు తో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము.సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము.




నాటి ప్రణాళికా బద్దంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు(సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాము.

ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్ కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పరిశీలించిన సీఎం రేవంత్

### ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం తగదు



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదస్థలిని పరిశీలించారు. మంత్రుల బృందంతో కలిసి ఎస్-ఎల్‌బీసీ సొరంగంలోకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. సహాయక చర్యల గురించి నిపుణులను అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ పరిశీలన అనంతరం వివిధ శాఖల అధికారులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. అధికారులు ప్రమాద స్థలం వద్ద నెలకొన్న పరిస్థితుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. సీఎం రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తదితరులు ఉన్నారు.టన్నెల్‌లో 14 కిలోమీటర్ వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది సిబ్బంది చిక్కుకున్న విషయం తెలిసిందే. వారంతా మరణించినట్లు భావిస్తున్నారు. అయితే, వారిని తీసుకొచ్చేందుకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆ ప్రక్రియ ఆలస్యమవుతోంది. నీరు ఊటగా వస్తుందని, బురద కూడా బాగా ఉందని సహాయక సిబ్బంది చెబుతున్నారు. రెస్క్యూ ఆపరేషన్‌కు నీటి ఊట ఆటంకంగా మారడంతో.. ఆ నీటి ఊట ఎక్కడి నుంచి వస్తుందో తెలుసుకునేందుకు జియోలాజికల్ టీమ్ సర్వే చేస్తోంది. టన్నెల్‌పై భాగమైన అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో జియోలాజికల్ అధికారు లు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రమాద స్థలం పైభాగంలో 450 మీటర్ల లోతున నీటి పొరలు ఉన్నట్లు గుర్తించారు. స్థానికంగా ఉసురువాగు, మల్లెలవాగు, రామతీర్థం, మల్లెలతీర్థం వాగుల నీరు పవహిస్తుంటుంది. ఈ వాగుల్లోని మల్లెలతీర్థం నుంచి వచ్చే నీటి ప్రవాహం పారుతున్నట్లు అధికారులు గుర్తించారు.

### రంజాన్ కోసం పదో తరగతి పరీక్ష

## టైం టేబుల్ మారుస్తరా?



**హైదరాబాద్ :**రంజాన్ నేపథ్యంలో ఈ నెల 6 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 గంటల నుంచి 3.15 గంటల వరకు నిర్వహించాలని ప్రభు త్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేప థ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమ ంజసం కాదని కేంద్ర హెూం శాఖ సహాయ మ ంత్రి బండి సంజయ్ అన్నారు. ఆ సమయంలో విద్యార్థులు, ఉపధ్యాయులు, సిబ్బంది మధ్యాహ్న భోజనం చేసే సమయమని.. ఆ సమయంలో పరీక్షలు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బండి సంజయ్ పేర్కొన్నారు. భోజనం చేసే సమయంలో పరీక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తర్వాత విధుల నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.పాఠశాలలు కూడా ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయన్నారు. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు.

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు.

# సిరిసిల్ల పర్యటనలో కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల :** కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వన్యప్రాణులతో పర్యావరణ సమతుల్యత

(03 మార్చి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం" సందర్భంగా) పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగు తున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బ తినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనియెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. భావితరాల మనుగడకు జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థల సమతుల్యత:మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 03 మార్చి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం లేదా వరల్డ్ వైల్డ్‌లైఫ్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి.2025 ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఇతివృత్తం:నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ వన్యప్రాణుల దినం-2025 ఇతివృత్తంగా "వన్యప్రాణల పరిరక్షణ నిధులు : ప్రపంచ ప్రజలు, భూగోళం పరిరక్షణ పెట్టుబడులు" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా చేయదగిన కార్యక్రమాలు: ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరు లూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడు కోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిం ్క్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గా లులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## నైబర్హుడ్ ఆధ్వర్యంలో రోడ్లకు మరమ్మతులు





**రామచంద్రాపురం,**
తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు గేటెడ్ కమ్యూనిటీ కాలనీకి చెందిన కాలనీ వాసులు ఆదివారం శేరిలింగంపల్లి గోపనపల్లి తండా నుంచి కొల్లూరు రింగ్ రోడ్డు వరకు వెళ్లే రేడియల్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను శ్రమ దానం చేసి పూడ్చివేశారు. ఈ సంద ర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా ఈ రోడ్డు అసంపూర్తి ఉన్న పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనేకమార్లు ఆందోళన చేసిన ప్రభుత్వం మాత్రం ఈ రోడ్డుని అభివృద్ధి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఈ మార్గంలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. నిత్యం అధికారుల సైతం ఈ మార్గం నుంచి రాకపోకలు సాగిస్తున్న వారికి రోడ్డుపై ఉన్న గుంతలు, రోడ్డుపై పేరుకుపోయిన మట్టి కనిపించకపోవడం బాధాకరమన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఈ కార్ యక్రమంలో వివిధ గేటెడ్ కమ్యూనిటీ కాలనీలకు చెందిన సుమారు 500 మంది పాల్గొన్నారు తెలిపారు. నిరసన కార్యక్రమం తో పాటు రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయడంతో పాటు రోడ్డును శుభ్రం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ రోడ్డు ఆనుకొని ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ తాము ఎంత ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రేడియల్ రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని లేని పక్షంలో మరోసారి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయనచరించారు.

# గ్రామస్థాయి నుంచి ఆర్చరీ క్రీడాభివృద్ధికి కృషి

**-అండర్ 10 బాలికల విభాగం ఆర్చరీ క్రీడలో బంగారు పతకం సాధించిన సామల లక్ష్మీ అభయ రెడ్డి**





**రామచంద్రాపురం,**
గ్రామీణ స్థాయి నుంచి ఆర్చరీ క్రీడను అభివృద్ధి చేసేందుకు ఎంత కృషి చేస్తున్నామని తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి. రాజు అన్నారు. ఆదివారం తెల్లాపూర్ పరిధిలోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్చరీ అండర్ 10 బాలికలు విభాగంలో మొదటి బహుమతి గెలుచుకున్న ఉప్పల్ మెరీడియన్ పాఠశాల 4వ తరగతి చదువుతున్న చామల లక్ష్మి అభయ రెడ్డికి బంగారు పథకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ఆర్చరీ క్రీడను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా ఆర్చరీ క్రీడలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ క్రీడల్లో 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో విజయం సాధించిన క్రీడాకారులు విజయవాడలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలో మొదటి స్థానం చామల లక్ష్మి అభయ రెడ్డి, రెండో స్థానంలో శ్రీనిధి, మూడో స్థానంలో హేమలత విజయం సాధించారని తెలిపారు. విజయం సాధించిన చిన్నారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అలివేలు సమ్మిరెడ్డికి శ్రీపాదరావు సేవా పురస్కారం



**శంకరపట్నం మండల** కేంద్రానికి చెందిన తెలంగాణ రంగస్థల కళాకారుడు అలివేలు సమ్మిరెడ్డి ఆదివారం రోజున మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవా పురస్కార్ 2025 అవార్డును అందుకున్నారు.తెలంగాణ రంగస్థలం కళాకారునిగా అనేక సంవత్సరాలుగా, మరుగున పడ్డ కళ లను వెలుగులోకి తెస్తూ ఆయన చేస్తున్న విశేష కృషి కి గానూ దుద్దిల్ల శ్రీపాదరావు సేవ పుం స్కార్ కి అలివేలు సమ్మిరెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ చేతుల మీదుగా అలివేలు సమ్మిరెడ్డి సేవా పురస్కర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈపురస్కా రానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ పో కార్డ్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నిష్కలంక రాజకీయ నాయకులు శ్రీపాద రావు పేరిట కలిగిన సేవ పురస్కారాన్ని అందు కోవడం సంతోషకరంగా ఉందన్నారు. మరు గున పడుతున్న కళలను ప్రోత్సహించడానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఎంతో కృషి చేశారని, మారుమూల పల్లెల్లో ఉన్న కళాకారు లకు తగిన చేయూతనిచ్చి ప్రోత్సహిం చార న్నారు. మాజీ స్పీకర్ నా ఆయన పేరిట సేవా పురస్కారాలను అం దిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభిన ందనీయ మన్నారు.

# సూర్యుడు - సౌరశక్తి - ఇంధన -ఆధ్యాత్మిక ఆరోగ్య- వనరు.




సౌరశక్తి అనేది సూర్యుని నుండి వచ్చే శక్తి.సౌరశక్తి స్వచ్ఛమైనది. సౌరశక్తి శిలాజ ఇంధనాల వంటి కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేయదు.ఈ రోజులలో సౌరశక్తి విద్యుత్తు ఉత్పత్తితో ఇంటి విద్యుత్ బిల్లును తగ్గిస్తుంది.ఇది పునరుత్పాదక ఇంధన వనరు, ఇది ప్రపంచ ఇంధన అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుంది.సనాతన ధర్మంలో సూర్యుడు గురించి - సూర్య దేవుడు ఆరోగ్యం, సంపద మరియు విజయానికి చిహ్నం .సూర్యుడు అందరికీ నిత్యం కనబడే దేవుడు. సూర్యుడు శక్తి, ప్రాణశక్తి మరియు ప్రతి వ్యక్తి యొక్క సారాంశానికి చిహ్నం. సూర్యుని శక్తి లేకుండా ఏ జీవం సాధ్యం కాదు. మానవుని వంటి అధునాతన జీవ రూపానికి మనుగడ కోసం సూర్యుని శక్తి అవసరం.హిందూమత సాంప్రదాయంలో సూర్య ఆరాధనకు చాలా విశిష్టత ఇచ్చారు.సూర్య బీజ్ మంత్రం : "ఓం హ్రాం హ్రీం హ్రౌం సః సూర్యాయ నమః"ఈ మంత్రం సూర్య భగవానుని తన దివ్యమైన మరియు అద్భుతమైన శక్తితో,ఎలాంటి ప్రతికూల శక్తి నుండి విముక్తి చేయగల,స్వస్థత శక్తుల కోసం స్తుతిస్తుంది. సూర్యుడు మంచి ఆరోగ్యం, తేజము మరియు శ్రేయస్సును కూడా సూచిస్తుంది.జాతకంలో బలమైన సూర్యుడు నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తినిసూచిస్తాడు. సూర్యుడు వ్యక్తిత్వానికి అవసరమైన భాగం.ఉన్నత స్థానాలను కూడా పరిపాలిస్తుంది.సూర్యుడు ఒకరి అహం, సంకల్పం మరియు స్వీయ భావాన్ని నియంత్రిస్తాడు.అగస్త్యమహర్షి ,రాముడికి విజయాన్ని పొందాలనే ఉద్దేశ్యంతో సూర్య భగవానుని స్తుతించే శ్లోకాల సమాహారమైన 'ఆదిత్య హృదయం' పఠించమని సలహా ఇస్తాడు.అతను శ్రీరాముడికి ఆదిత్య హృదయం బోధించాడు, ఎందుకంటే సూర్యునిపై ధ్యానం వల్ల రాబోయే ఇబ్బందులను ఎదుర్కోవటానికి స్పష్టత మరియు శక్తిని అందిస్తుంది.రాముడు ఆదిత్య హృదయాన్ని పఠించాడు సూర్య భగవానుని ఆశీర్వాదం కోసం మరియు యుద్ధంలో రావణుడిని ఓడించడానికి శక్తిని పొందేందుకు.సూర్యోదయం మరియు సూర్యాస్తమయం సమయంలో సూర్యుడిని ఆరాధించే రోజువారీ ప్రార్థన అయిన సంధ్యా వందనంలో సూర్యుడు చాలా ముఖ్యమైనవాడు.సంధ్యా వందనం సమయంలో సూర్యుడికి రెండు చేతులతో నీరు సమర్పించి, సావిత్రి మంత్రాన్ని పఠిస్తారు. మూడు అర్ఘ్యాలు (నీటి నైవేద్యాలు) సంధ్యా సమయంలో సూర్యుడితో పోరాడే మందేహ రాక్షసులను నాశనం చేస్తాయని నమ్ముతారు.సూర్యుడు భూమిపై జీవానికి మూలం, మరియు అనేక సంస్కృతులు దానిని పూజించే రోజువారీ అభ్యాసాన్ని కలిగి ఉన్నాయి.శరీరానికి అవసరమైన మొత్తంలో విటమిన్-డి ఉత్పత్తి చేయడానికి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య ఎప్పుడైనా 15 నుండి 20 నిమిషాలు ఎండలో నడవడం సరిపోతుంది.విటమిన్ డి మానవ జీవితానికి చాలా ముఖ్యమైనది

1. మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుంది 2. డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుంది 3. అధిక చక్కెర స్థాయిలు ఉన్నవారికి ఇది సిఫార్సు చేయబడింది 4. ఎముకలకు బలాన్ని అందించడానికి అవసరం.

సూర్య నమస్కార మంత్రం ,ఈ మంత్రంలో, సూర్యునికి అభిముఖంగా మరియు చక్రాలను తెరిచే 12 విభిన్న యోగ ఆసనాలు లేదా భంగిమలను ప్రదర్శిస్తున్నప్పుడు సూర్యుని యొక్క 12 వేర్వేరు పేర్లు జపించబడతాయి. ఈ 12 వేర్వేరు పేర్లు: ౹ ఓం మిత్రాయ నమః ౹ ఓం రావయ్రే నమః ౹ ఓం సూర్యాయ నమః ౹ ఓం భానవే నమః ౹ ఓం ఖగాయ నమః ౹ ఓం పూష్ణే నమః ౹ ఓం హిరణ్యగర్భాయ నమః ౹ ఓం మరీచయే నమః ౹ ఓం ఆదిత్యాయ నమహ ౹ ఓం సవిత్రే నమహ ౹ ఓం సవిత్రే నమహ ౹ ఓం సవిత్రే నమహ. ప్రయోజనం: ఈ మంత్రం, యోగ భంగిమలతో పాటు, మీ ఏకాగ్రతను పెంచుతుంది. ఇది హిందూ గ్రంథాలలో పేర్కొనబడిన మంచి వ్యాయామం, ఆరాధన మరియు ప్రార్థన.అన్ని ప్రయత్నాలలో విజయం కోసం శక్తివంతమైన సూర్య మంత్రం :"ఓం నమో శ్రీ సూర్యాయ సహస్ర కిరణాయ సిద్ధి సిద్ధి కారాయ మన్ వంచిత్ పూరాయ కష్టం చూరాయాం ఓం హ్రీం సూర్యాయ నమో నమః".ప్రయోజనం: ఇది ఒకరి ప్రయత్నాలలో విజయాన్ని ప్రసాదిస్తుంది.సంతానం కలగడానికి సూర్య మంత్రం :"ఓం భాస్కరయే పుత్రం దేహి మహాతేజసే ధీమహి తన్నః సూర్య ప్రచోదయాత్" అర్థం: అనంతమైన కాంతి మరియు శక్తి కలిగిన సూర్య భగవానుడు, మాకు సంతానం ప్రసాదించమని ప్రార్థిస్తున్నాము.మీ శత్రువులను నాశనం చేసే సూర్య మంత్రం : "శత్రు నాశాయ ఓం హ్రీం హ్రీం సూర్యాయ నమః"అర్థం: ఓ! సూర్య భగవానుడు, నీకు గొప్ప శక్తి ఉంది. మా శత్రువులను మేము జయించగలమని దయచేసి మమ్మల్ని ఆశీర్వదించండి. భాస్కర గాయత్రీ మంత్రం ఓం భాస్కరాయ విద్మహే మహాద్యుతికరాయ ధీమహి తన్నో ఆదిత్యః ప్రకోదయాత్ ఎఎ అర్థం: "కాంతి ఇచ్చే సూర్యుడిని ధ్యానిద్దాం, మరియు దాని సారాంశంలో దైవికమైనది, సూర్యుడు నా మనస్సును ప్రకాశవంతం చేయనివ్వండి."మహానారాయణోపనిషత్తు నుండి సూర్య మంత్రం."ఓం గృణిః సూర్యః ఆదిత్యః" తాత్పర్యము: నేత్రములను బాగుచేసే ప్రకాశమానవానికి నమస్కారము.ఏ మంత్రాన్ని చేయాలనుకున్నా గురువుల ద్వారా ఉపదేశం తీసుకొని సరియైన పద్ధతిలో నేర్చుకొని చేయండి. ప్రయోజనాలు: కీర్తి, మంచి కంటి చూపు మరియు వ్యాధుల నుండి ఉపశమనం కోసం ఈ మంత్రాన్ని ప్రతిరోజూ 108 సార్లు పఠించండి.మన మునిలు, రుషులు మరియు పూర్వీకులు, మన జీవితంలో సూర్యునియొక్క, అతిముఖ్యమైన పాత్రను ,అర్థం చేసుకునేంత తెలివైనవారు.వారు సూర్యుడిని పూజించారు. ఆధునిక ప్రజలు "ఈ విషయాలు మూర?మైనవి అని అనుకుంటారు. వారు ప్రతి సంప్రదాయం వెనుక ఉన్న అసలు కారణం తెలుసుకోవాలనుకోవడం లేదు. వారు సంప్రదాయాన్ని మాత్రమే విమర్శిస్తారు.హిందూ మతంలోని ప్రతి సంప్రదాయం వెనుక శాస్త్రీయ కారణం ఉంది.ఆదివారాన్ని సెలవు దినంగా కాకుండా , ఆదివారాన్ని ఆరోగ్య రోజుగా, ఆదివారం అత్యంత పవిత్రమైన ,మంత్రసాధనకు మరియు శక్తివంతమైన రోజుగా పరిగణించాలి.మనం కూడా సూర్యుడిని ఆరాధించాలి.విజ్ఞాన శాస్త్రం లేదా ఆధ్యాత్మిక విద్యను అభ్యసించడానికి ఖచ్చితంగా ఒక గురువు అవసరం.సేకరణ- పురం ప్రదీప్ కుమార్,వార్తలు పత్రిక,విద్య మరియు న్యూస్ కన్సల్టెంట్

## గ్లోబల్ లీడర్లతో భారత కంపెనీ లు పోటీ పడాలి.




**-ఉపరాష్ట్రపతి జగదీప్ దానకర్**




**సంగారెడ్డి**
ప్రస్తుతం ఉన్న జనరేషన్ మార్పుఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలని భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దనకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీ హైదరాబాద్ లో ఆయన పర్యటించారు. ముందుగా "ఏక్ పేడ్ మాకే నామ్" పేరిట వెరైటీ ఆవరణలో ఒక మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అభివృద్ధి, ఆవిష్కరణలపై కార్పొరే ట్ పెట్టుబడి అవసరాన్ని ప్రాముఖ్యత గా పేర్కొన్నారు. భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలని, సాంకేతికత మరియు ఆవిష్కరణల పురోగతి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కీలకమని తెలియజేశారు. ఆయన ఐఐటీ హైదరాబాద్ ను ఆలోచన, ఆవిష్కరణ, సాధనలో అగ్రగామిగా నిలిచినందుకు ప్రశంసించారు.ఈ సంస్థ సాంకేతిక పురోగతికి చేసిన గొప్ప కృషిని, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో దాని పాత్రను గౌరవించారు. ఐఐటీ హైదరాబాద్ యొక్క 300 మంది ప్రతిభాశాలి అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. మౌలిక సదుపాయాలు అవసర మైనప్పటికీ,ఈ సంస్థ సాంకేతిక పురోగతికి చేసిన గొప్ప కృషిని, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో దాని పాత్రను గౌరవించారు. ఐఐటీ హైదరాబాద్ యొక్క 300 మంది ప్రతిభాశాలి అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. మౌలిక సదుపాయాలు అవసరమైనప్పటికీ, విద్యా సంస్థ విజయాన్ని నిర్ణయించేది అధ్యాపకుల దృక్పథం, కృషి, అంకిత భావమే అని స్పష్టంగా తెలియ జేశారు. ఈ సందర్భన విద్యార్థుల మనసులపై చిరస్థాయిగా ప్రభావం చూపిం చింది. వారిని భవిష్యత్తులో మరింత సృజనాత్మకమైన, నవీ నమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రేరేపి ంచిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఐఐటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్ చైర్మన్ బివి మోహన్ రెడ్డి, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీ.ఎస్. మూర్తి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్, అధ్యాపకులు, విద్యార్థుల పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.

సంగారెడ్డి

రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లబ్ధిదారులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వం అయినా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గృహకల్ప లబ్ధిదారుల సమావేశం సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ 2009 సం, లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది లబ్ధిదారులు అప్లై చేసుకోవడం జరిగింది అప్పులు చేసి బంగారం తాకట్టు పెట్టి 49000 రాష్ట్ర ప్రభుత్వానికి కట్టడం జరిగింది అనేక సంవత్సరాలు గడిచిన లబ్ధిదారులకు మాత్రం రాజీవ్ గృహకల్ప ఇల్లు మంజూరు చేయకపోవడం తో చాలా దారుణం అని అన్నారు పెరుగు తున్న ధరలతో ఇంటి అద్దెలు పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు ఎక్కడైనా తలదాచు కోవడానికి సొంత స్థలం ఉండాలని ఆశ ఉంటది కానీ ప్రభుత్వ మాత్రం ఇలా చేయ డం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో ఇంటి స్థలం కోసం అప్పటిన్న రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు కట్టడం జరిగింది రా ష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ గృహకల్పలో లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పి



ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వమైనా రాజీవ్ దృవకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభ ుత్వంలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేసిందని అన్నారు ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాజీ గృహకల్ప లబ్ధిదారులకు ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు రాము రాజు మహేష్ పద్మమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు లో .. అన్నధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

చెరువు పోరంబోకు భూమికి అనధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించిన ఘటన కారంపూడి మండలం,నరమాలపాడు గ్రామంలో చోటూ చేసుకుంది. 55 ఎకరాల చెరువును కొంత మంది ఆక్రమించి సాగు చేసుకుం టున్నారు. సాగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి లంచం తీసుకొని విద్యుత్ శాఖ అధికా రులు య లాంటి పత్రాలు లేకుండా అనధి కారికంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులకి చెరువు పోరంబోకు అని తెలిసి కూడా ట్రాన్స్ఫార్మర్లు బిగించి, విద్యుత్ కలెక్షన్ ఇచ్చారు. నరమాలపాడు గ్రామ ంలో 55 ఎకరాల పెద్ద చెరువును కొంతమంది ఆక్రమి



ంచారంటూ గ్రామంలో ప్రజలు చర్చించుకుం టున్నారు. అక్రమదారుల వద్ద విద్యుత్ అదికారులు లంచం తీసుకొని ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని గ్రామంలో ప్రజలు బహిరంగగా చర్చించుకుంటున్నారు. గతంలో ఆ చెరువులో మూగజీవులు ద్రాహాన్ని తీర్చుకునేయని గ్రామ ప్రజలు చెప్పుకు ంటున్నారు. అలాంటిది ఆ చెరువు లేకపో వడంతో ఎండా కాలం మూగజీవులకి దాహం తీర్చుకోవడానికి అవకాశం లేకుండా పోయే అంటూ గ్రామంలో ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు చెరువును స్వాధీనం చేసుకొని మూగజీవుల ద్రాహాన్ని తీర్చే విధంగా చెరువును ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు దీరావత్ శ్రీను నాయక్

మిర్యాలగూడ 02 మార్చి,( న్యూస్ 9 )

నల్గొండ జిల్లా దామరచర్ల మండల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను దామరచర్ల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది అనంతరం మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు దీరవత్ శ్రీను నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పేపర్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడు తుందన్నారు, విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టంతో చదివి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నామని తెలియజేస్తూ ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్భా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద,మధ్య తరగతుల



విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే ఖచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు .భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు,ఆందోళనల కార్యక్రమాలు మాత్రమే కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్ మరియు క్రీడా పోటీ లాంటి అనేక క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర, ప్రజాస్వామ్య,సోషలిజం లాంటి లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుం దన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ము క్కలు కాని



వ్వమంటూ దృఢ సంకల్పంతో పని చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐలో విద్యార్థులు చేరి అందరికీ విద్య,వైద్యం అందరికీ అందేంత వరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలను నిరంతరం నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు తమ వంతు బాధ్యతగా ముందుకు కలిసి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పదో తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ జాన్ పీటర్,శ్రీను నాయక్, హనుమంత్,శంకర్,ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్,శంకర్, హుస్సేన్,సందీప్, భార్గవ్, రాజేందర్,సురేష్ తో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# కారంపూడి సెయింట్ జాన్స్ హై స్కూల్లో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం జరిగిన పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్. అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టుదల,నమ్మకం విశ్వాసం, కోల్పోవద్దని అన్నారు. రాబోయే పరీక్షలకు పదో తరగతి మొదటి మెట్టు, భయ పడొద్దు ముందుకు సాగిపోవాలని నమ్మకం కోల్పోవద్దు, పట్టుదల వదలవద్దు, శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది అన్ని అన్నారు. సాధించాలనె కోరిక ఉంటే విశ్వం మొత్తం నీ బానిస అవుతుంది. మీ తల్లిదండ్రులు మీ మీద ఉంచిన నమ్మకాన్ని కోల్పోవద్దు. సెయింట్ జోన్స్ హై స్కూల్ వాతావరణాన్ని వదిలి వెళుతున్న విద్యార్థులు



డాక్టర్, ఇంజనీరింగ్,సి.ఎ,మంచి ఉన్నత స్థాయికి వెళ్ళాలని క్రమ శిక్షణ, నైతిక విలువలతో, అద్భుతమైన భవిష్యత్తును మలుచుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. స్కూలు ప్రిన్సిపాల్ బినోమా రాబోయే ఎగ్జామ్ చూసి భయపడొద్దు మీ జీవితంలో తొలిమెట్టుగా భావించాలి అన్ని అన్నారు. ఇలాంటి ఎన్నో మెట్లు దాటుకుంటూ వెళ్లాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులకు ఫైల్ బహుకరించారు. సంస్కృత నృత్య ప్రదర్శనలతో అందర్నీ అలరించాయి. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆల్ ద బెస్ట్ విషెస్ తెలియపరిచారు.

# గృహ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

**ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు మునుపు రూ.2000 ఇప్పుడు 50% రాయితీతో రూ. 1000 మాత్రమే వినియోగదారులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలి ఈఅవకాశం నేటి నుండి జూన్ 30 వరకుమాత్రమే గూగుల్ లో వెబ్ సైట్ ఓపెన్ చేయగానే మనకు వాలంటరీ అడిషనల్ లోడ్ కనిపిస్తుంది. దాని పై క్లిక్ చేసి అదనపు లోడ్ ను చెల్లించవచ్చు**

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50% రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ వారు తెలిపారు. మార్చి 1 నుండి జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు, ఏపీ సీపీడీసీఎల్ వెబ్ సైట్ లో గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు 2000 రూపాయలు కట్టవలెను. కానీ ఈ స్కీం కింద 1000 రూపాయల కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్ లో మార్పు ఉండదు కిలో వాటుకు 200 రూపాయలు కట్టవలెను. అదనపుడోడ్ అంటే.. గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అం చనా వేసి.. లోడుల కిలోవాట్ లలో లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్ తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్మెంట్ చార్జెస్ రూ.2000 సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చెల్లించాలి అదే రెండు కిలో వాట్ కు డెవలప్మెంట్ ఛార్జెస్ రూ.4000 క ట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని... గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలో వాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబ ంధిత ఏఈ లు,లైన్ మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు కాగా... ఎక్కువ వినియోగం ఉన్న వారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవ డంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి... తంచూ ట్రిప్ కావడం, లో వోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50% రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ చార్జీలు ఒక కిలో వాట్ కు రూ.1000 కట్టితే సరిపోతుంది. ఈ సౌర్యాన్ని వినియో గదారులు వియోగి ంచుకోవాలని తెలిపారు. పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగంకొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగి ంతలు పెరిగి ఉంటు ంది. ఈ అదనపు లోడు తో సమ స్య నెలకొం టుంది. తనిఖీల సమయ ంలో అధికలోడు విని యోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు . ఈ నేపథ్య ంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్ లో 50% రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి ఈ అవకా శాన్ని వినియోగించుకోవా లని కోరడం జరి గింది.

# ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

**జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించండి**
**ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పై 3న శాసనసభ్యులతో వర్క్ షాపు నిర్వహణ**
**పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ పునరుద్ధరణకు చర్యలుఅమరావతిలో ఎఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయండి**
**ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పై విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష**



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

అమరావతి ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎపి మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాలవిద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎపి మోడల్ ఎడ్యుకేషన్, జిఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈనెల 3వతేదీన శాసనసభ్యులతో ఉండవల్లి నివాసంలో వర్క్ షాపు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీ మేరకు పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుకు విధివిధానాలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. అపార్ ఐడి ద్వారా కెజి నుంచి పిజి వరకు విద్యార్థుల పురోగతి ట్రాక్ చేయాలని సూచించారు. యాక్టివ్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాలని కోరారు. అమరావతిలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎఐ యూనివర్సిటీ ఏర్పాటుకు పనులను వేగవంతం చేయాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చి, ఎంప్లాయ్ మెంట్, ఎంటర్ ప్రైజింగ్ పై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చెయ్యాలి అనుకుంటున్న పరిశ్రమల క్లస్టర్లకు అవసరమైన నైపుణ్యం గల యువతను సిద్ధం చేసే బాధ్యతస్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తీసుకోవాలని అన్నారు. పాఠశాల విద్య నుంచి ఇంటర్, డిగ్రీవరకు చేరని డ్రాపవుట్స్ ను కనీస స్థాయికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ (ఎస్ఎంసి)లను బలోపేతం చేసి, వారిని భాగస్వామ్యులను చేయాలి, సోషల్ గ్రూప్స్, ప్రాంతాల వారీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల కారణంగా పాఠశాల విద్యలో నెలకొన్న డొల్లతనాన్ని ఇటీవల అసర్ నివేదిక బహిర్గతం చేసింది, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీపై దృష్టిపెట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా సమీక్షించాలని అన్నారు. గ్రామస్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు స్పోర్ట్స్ లీగ్స్ నిర్వహించి క్రీడలను ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. కేవలం విద్యా సంబంధ అంశాలపైనేగాక కోకరిక్యులర్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని సాధించేందుకు కళాశాలల వారీగా ఎప్పటికప్పుడు ప్లేస్ మెంట్స్ ను ట్రాక్ చేస్తూ, ఎపిఎస్ఎస్డిసి ద్వారా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎపి మోడల్ ఎడ్యుకేషన్, జిఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈనెల 3వతేదీన శాసనసభ్యులతో ఉండవల్లి నివాసంలో వర్క్ షాపు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవి ధంగా ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, కెపిఎంజి ప్రతినిధులు నారాయణన్ రామ స్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తది తరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు: కలెక్టర్ పి.అరుణ్ బాబు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

జిల్లా స్థాయి మల్టీ మెంబెర్ అప్రొప్రైట ఆథారిటీ మరియు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సంయుక్త మీటింగ్ పలనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శంకరన్ వీసీ హాలు నందు తేదీ 01/03/20 25న ఉదయం 11.30 గంటలకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యం లో జరిగినది. ఈ మీటింగ్ లో కమిటీ చైర్పర్సన్ పి . అరుణ్ బాబు, ఐఏఎస్ , కలెక్టర్ మరియు జిల్లా మెజిస్టేట్ , మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హెచ్చరించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 175 ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టము పరిధి కింద అనుమతులు ఇవ్వబడ్డాయని,



వీరందరూ కూడా చట్ట ప్రకారము నిబంధనలకు లోబడి అన్ని రకాల రికార్డులను సక్రమంగా అమలు చేయవల సిందిగా హెచ్చరించారు. సదరు మీటింగులో జిల్లాలో కొత్తగా 2 స్కాన్ సెంటర్లకు, 2 రెన్యువల్స్ కు ,మరియు 9 మార్పులకొరకు నమోదు చేసుకున్న వారికి లింగ నిర్ధారణ చట్టం కింద అనుమతులు మంజూరు చేసినారు. సదరు మీటింగు నకు డాక్టర్ . బి .రవి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ బి. గీతాంజలి నోడల్ ఆఫీసర్, డాక్టర్ ఎ . శోభారాణి గైనకాలజిస్ట్ సత్తెనపల్లి , డాక్టర్ లక్ష్మణరావు , చిన్న పిల్లల వైద్య నిపుణులు ,డాక్టర్ గిరిరాజు,కే సాంబ శివరావు డే . డెమో , షైక్ ఖాజావలి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ సోదరులందరికీ నా ఆత్మీయ అస్సలాము అలైకుమ్:మీ చప్పిడి రాము



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే.. ఉపవాస నియమాలు, దానధర్మాలు, ప్రార్ధనలు, మనసుకు స్వాంతనను చేకూర్చి, భగవంతునికి చేరువయ్యే మార్గాన్ని సుగమం చేస్తాయని, పవిత్ర ఖురాన్ చెబుతుంది

ఆ అల్లా కరుణతో అందరి జీవితాల్లో సంతోషాలు నిండాలని మనసారా కోరుకుంటూ, ముస్లిం మైనారిటీ సోధర సోధరీమణులందరికీ, హృదయపూర్వక ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు. మీ చప్పిడి రాము తెలుగుదేశం పార్టీ కారంపూడి మండల మాజీ అధ్యక్షుడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎట్టకేలకు నెగ్గిన సర్కారు పంతం.. సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై వేటు



**గుంటూరు :** సీఐడీ మాజీ డీజీ, సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమారుపై ప్రభుత్వం వేటు వేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనకు వెళ్లారనే ఆరోపణలపై విచారణ జరిపిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. సునీల్ కుమార్ పై వచ్చిన ఆరోపణలపై సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సిసోడియాతో ప్రభుత్వం విచారణ జరి పింది. ఆ విచారణలో సునీల్ కుమారుపై వచ్చిన అభియోగాలు నిజమని తేలడంతో సస్పెండ్ చేశారు.డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ కుమార్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. అప్పటి ప్రభుత్వ పెద్దల కళ్లల్లో ఆనందం చూడటానికి అంటూ రఘురామరాజును అరెస్టు చేసి కస్టడీలో వేధించారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రకాశం ఎస్పీ ఈ కేసును ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు సునీల్ కుమార్ ఐపీఎస్ సర్వీస్ రూల్స్ ను పాటించలేదనే ఆరోపణలతో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడం, ట్రావెల్ ప్లాన్ కు విరుద్ధంగా విదేశాల్లో ఉండటంపై సునీల్ కుమార్ పై ఆరోపణలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై విచారించిన కమిటీ నివేదిక ప్రకారం సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.తాను చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినా, సునీల్ కుమారును సస్పెండ్ చేయలేదని రఘురామ ఎప్పటికప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేయడమే కాకుండా కస్టడీలో చట్ట వ్యతిరేకంగా తనపై దాడి చేశారని రఘురామ ఆరోపిస్తున్నారు. ఈ కేసులో విచారణకు రమ్మంటూ సునీల్ కుమారుకు కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసేవారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం సునీల్ ను వేరే అభియోగాలు మోపి సస్పెండ్ చేయడం గమనార్హం.

## 'మా బావే నా మొగుడు' వద్దమ్మా శాపం అంటున్న సైంటిస్టులు!



**హైదరాబాద్ :** "ఏమేవ్.. కాలేజీలో ఎంతో మంది నీకు ప్రపోజ్ చేస్తున్నా..ఒక్కరికీ ఓ కే చెప్పడం లేదు. ఎందుకే నీకింత పొగరు.. " అంటూ శామిలిని కాస్త కోపంగా మందలించింది శ్యామల. "నా వెంట ఎంత మంది పడినా.. నా మనస్సు మా బావకు చిన్నప్పుడే ఇచ్చేశానే..మా బావే నా మొగుడని అప్పుడే ఫిక్స్ అయ్యా..నేను పుట్టినప్పుడే మా మేనత్త కొడుకు శ్యాంసుందర్ కు ఇచ్చి పెళ్లి చేస్తామని నాకు శామిలి అని పేరుపెట్టారే.." అని సిగ్గుల మొగ్గ అయ్యింది శామిలి. ఇలా బావామరదళ్లు, మేనమామ, కోడళ్ల సరసాలు, పెళ్లిళ్లు మన దగ్గర సహజమే. తెలిసిన వాళ్లనే పెళ్లి చేసుకుంటే ఏ ఇబ్బంది ఉండదు అని ఎక్కువ మంది కుటుంబాలు, యువతీయువకులు అనుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి మేనరికపు పెళ్లిళు వద్దుంటున్నా శాస్త్రవేత్తలు. మేనరికపు వివాహాలు పుట్టే పిల్లలకు శాపంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. దగ్గరి సంబంధం పెళ్లిళ్లు చేసుకుంటే పుట్టే పిల్లలకు జన్యువ్యాధులు వచ్చి జీవితం నరకప్రాయం అవుతుందని సూచిస్తున్నారు.అరుదైన జన్యు వ్యాధులకు సంబంధించి 2021లో కేంద్ర ప్రభుత్వం జాతీయ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని నిమ్స్ సహ దేశంలోని 12 ఆస్పత్రులను జన్యువ్యాధులకు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లుగా ఎంపిక చేసింది. జన్యువ్యాధులతో వచ్చే చిన్నారులకు హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నొస్టిక్స్ లో జన్యు పరీక్షలు నిర్వహించిన అనంతరం నిమ్స్ లో చికిత్స అందిస్తున్నారు. నిమ్స్ కు జన్యువ్యాధులతో 2014లో 2,453 మంది వస్తే 2024లో ఆ సంఖ్య 12,042కు పెరిగింది. దీన్ని బట్టి అర్థం అయ్యేది మేనరికాల వల్ల జన్యువ్యాధులు పెరుగుతున్నాయని భావించవచ్చు.జన్యువ్యాధుల్లో ప్రధానంగా గౌచర్, విల్సన్ వ్యాధులు, కొందరిలో తలసేమియా, సికిల్ సెట్ అనిమియా వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. గౌచర్ వ్యాధిలో కొవ్వు విచ్ఛిన్నం చెందక ప్లీహం, కాలేయం వంటి అవయవాల్లో పేరుకుపోతుంది. దీంతో ఎముకలు బలహీనపడటంతో కీళ్ల వ్యాధులు దాడి చేస్తాయి. విల్సన్ వ్యాధి కాలేయంపై దాడి చేస్తుంది. కాపర్ నిల్వలు కాలేయంలో పేరుకుపోయి దాని పనితీరును దెబ్బతీస్తుంది. కొన్నాళ్లకు కాలేయ మార్పిడి చేయాల్సి వస్తుంది. దీనికి లక్షల ఖర్చు అవుతుందనే విషయం తెలిసిందే. కొన్ని సార్లు శిశువు తల్లి కడుపులో ఉన్నప్పుడే జన్యువ్యాధులు దాడి చేస్తున్నాయి. కొందరిలో పుట్టిన తర్వాత బయటపడుతున్నాయి. నిమ్స్ కు వచ్చే జన్యువ్యాధుల కేసుల్లో ఎక్కువ శాతం మేనరికాలు చేసుకున్న దంపతుల సంతానానివే కావడం గమనార్హం.జన్యువ్యాధులు రాకుండా ఉండాలంటే మేనరికపు వివాహాలు వద్దనే చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఒకే రక్త సంబంధీకుల మధ్య జరిగే వివాహాల్లో పేరెంట్స్ నుంచి పిల్లలకు, అలా తరతరాలకు డీఎన్ఏ వెళ్తుంది. జన్యువుల మ్యూటేషన్ తక్కువగా అనర్థాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. అందుకే తల్లిదండ్రులు శాస్త్రీయ ధోరణితో ఆలోచించి పిల్లలకు మేనరికం కాకుండా బయటి వారితో వివాహం జరిపిస్తేనే జన్యు వైవిధ్యంతో పుట్టే పిల్లలు ఆరోగ్యంతో ఉంటారని సూచిస్తున్నారు. అందుకే పిల్లలకు చిన్నప్పుడే "బావే నీ మొగుడు.. మరదలే నీ పెళ్లం" అని నూరిపోయకండి అంటున్నారు.

## కేంద్రమంత్రి కుమార్తెకు లైంగిక వేధింపులు.. సీఎం రియాక్షన్ ఇదే!

**మహారాష్ట్ర :** కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా... జల్ గావ్ జిల్లా ముక్తాయ్ నగర్ లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తన కుమార్తెను కొంతమంది యువకులు వేధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో శాంతిభద్రతలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.అవును... మహాశివరాత్రి సందర్భంగా తమ ప్రాంతంలో ఏటా సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తారని.. ఇదే క్రమంలో ఇటీవల నిర్వహించిన యాత్రకు తన కుమార్తె స్నేహితులతో కలిసి వెళ్తానని కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడకు పంపించానని తెలిపారు. ఈ సమయంలో కొంతమంది యువకులు వారిని వెంబడించి వేధించారని ఆమె పేర్కొన్నారు.ఈ సమయంలో వారిని అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారని ఆమె తెలిపారు. అయితే.. తాను గుజరాత్ పర్యటన నుంచి తిరిగి రాగానే ఈ విషయం తనకు చెప్పిందని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా.. ఓ ఎంపీ లేదా కేంద్రమంత్రి కుమార్తెకే ఇలాంటి దుస్థితి ఎదురైతే.. ఇక సాధారణ మహిళల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. దీంతో ఈ విషయం ఒక్కసారిగా హాట్ టాపిక్ గా మారింది. డబుల్ ఇంజిన్ సర్కార్ లో అదే సర్కార్ కు చెందిన కేంద్రమంత్రి కుమార్తెకు ఇలాంటి దుస్థితా అనే చర్చ తెరపైకి వచ్చింది! ఈ సందర్భంగా స్పందించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్... మహాయుతి ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు.ఇలా ఈ ఘటన తీవ్రస్థాయిలో చర్చనీయాంశం అవ్వడంతో పాటు రాజకీయంగానూ పెను దుమారం రేపింది. ఈ సమయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. నిందితులు ఓ రాజకీయ పార్టీకి చెందినవాళ్లని.. ఇది చౌకబారు చర్య అని.. అందులో కొందర్ని పోలీసులు అరెస్ట్ చేశారని.. నిందితులను వదిలిపెట్టబోమని అన్నారు.మరోపక్క ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి స్పందిస్తూ.. అనికేత్ ఘుయ్, అతని 6 మంది స్నేహితులు కలిసి ముగ్గురు, నలుగురు బాలికలను లైంగికంగా వేధించారని.. దీంతో.. వారిపై లైంగిక వేధింపులు, పోక్సో చట్టం కింది కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఒకరిని అరెస్ట్ చేసి, పేర్కొన్నారు.

# అర్హత లేకున్నా చిక్కీల టెండర్లు వారికి ఎలా దక్కాయి చంద్రబాబు?

**విశాఖ :** ఒక తీవ్రమైన ఆరోపణ చంద్రబాబు ప్రభుత్వంలో సంచలనంగా మారింది. ఒకవైపు వైసీపీ నేతలకు ఎలాంటి మేలు చేయొద్దని.. వారికి సాయం చేయటమంటే.. పాముకు పాలు పోసినట్లేనని వ్యాఖ్యానించటం తెలిసిందే. ఈ మాటలు అన్న చంద్రబాబుకు.. తన ప్రభుత్వంలో ఏం జరుగుతుందన్న విషయంపై పట్టు ఉందా? అంటూ ప్రశ్నిస్తున్నారు టీడీపీ క్యాడర్. దీనికి కారణం.. కూటమి ప్రభుత్వంలోనూ కొందరు వైసీపీ నేతల హవా ఒక రేంజ్ లోనడుస్తోందని వారు చెబుతున్నారు.దీనికి ఉదాహరణగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక టెండర్లలో విశాఖ దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన టెండర్లలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వియ్యంకుల హవా నడుస్తోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని నాలుగుః జోన్ల పరిధిలోనూ చిక్కీల సరఫరా వారికి కట్టబెట్టేందుకు వీలుగా రంగం సిద్ధమైందన్న మాట బలంగా వినిపిస్తోంది.చిక్కీల



సరఫరాకు రాష్ట్రంలో 6 జోన్ల వారీగా టెండర్లు పిలిచారు. వీటి విలువ రూ.24 కోట్లకు పైనే ఉంటుందని చెబుతున్నారు. ఈ టెండర్లలో వైసీపీ నాయకుడు వాసుపల్లి వియ్యంకులైన పూరి జగన్నాథ్ ఎంటర్ ప్రైజస్ భాగస్వాములు ఉన్నారు. నెల్లూరు జిల్లాకుచెందిన వీరి కంపెనీ టర్నోవర్ రూ.59.66 కోట్లు. వీరి కంపెనీకి రెండు జోన్లకు మాత్రమే బిడ్లు వేసే అర్హత ఉందని.. కానీ నాలుగు జోన్లకు వేయటాన్ని ప్రశ్నిస్తున్నారు.అయినా.. అధికారులు పట్టించుకోలేదని చెబుతున్నారు. దీంతో 3 జోన్ల టెండర్లు దాదాపు దక్కించుకున్నారని.. ఒక జోన్ రెండో స్థానంలో ఉందని.. మరో జోన్ లో పొందిన కంపెనీ కూడా వీరిదేనని చెబుతున్నారు. టెండర్లు మొదటిసారి పిలిచినప్పుడు స్టేట్ ఫుడ్ లైసెన్సులు ఉంటే సరిపోతుందని చెప్పారని.. టెండర్లు క్లోజ్ చేసే వేళలో మాత్రం సెంట్రల్ లైసెన్సు ఉండాలన్న నిబంధన పెట్టారని చెబుతున్నారు. టెండర్లు ముగియటానికి ఒక రోజు ముందు టెండర్ల నిబంధనల్లో మార్పు చేసి.. సెంట్రల్ లైసెన్సు పొందాలన్న నిబంధన పెడితే.. రోజులో ఎలా తెస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇదంతా కూడా కొందరికి కట్టబెట్టేందుకే ఇలా చేశారంటూ ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై చంద్రబాబు ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందంటున్నారు.

## నారా లోకేష్ కు 'రాఘవేంద్ర పురస్కారం' ఎందుకు?

**కర్నూలు :** టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్‌కు కర్నూలు జిల్లాలోని మంత్రాలయంలో ఉన్న ప్రఖ్యాత రాఘవేంద్రస్వామి మఠం అత్యున్నత పురస్కారం ప్రదానం చేసింది. సమాజ సేవలకు అంకితమైనవారు, ప్రఖ్యాత వ్యక్తులకు ఇచ్చే 'గురువైభవోత్సవ' పురస్కారాన్ని మంత్రి నారా లోకేష్‌కు ప్రదానం చేశారు. సాధారణంగా మఠాలు ఏవీ ఎవరినీ సత్కరించవు. కానీ, రాఘవేంద్ర స్వామి మఠంలో కొన్నేళ్లుగా ఈ కొత్త సంప్రదాయాన్ని తీసుకువచ్చారు. ప్రముఖులు, దేశానికి సేవ చేసిన వారికి ఈ సత్కారంతో అభినందించడం ఆనవాయితీగా వస్తోంది.శనివారం నారా లోకేష్ రాఘవేంద్రస్వామి మఠాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్ర పాదుకాభిషేకం సహా గురు వైభవోత్సవాల్లోనూ నారా లోకేష్ పాల్గొన్నారు. అనంతరం..



ఆయనకు మఠాధిపతి సుబుదేంద్రతీర్థులు.. గురువైభవోత్స పురస్కారాన్ని అందించారు. దీని కోసం ఎంతో మంది వేచి చూడడం గమనార్హం. ఇలాంటి అత్యున్నత మఠ సంప్రదాన్ని పొందాలని చాలా మంది ప్రకటిస్తూ ఉంటారు. కాగా.. నారా లోకేష్ పర్యటన వెనుక.. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కొందరు ఉన్నారని తెలిసింది. వారి సూచనలు సలహా మేరకు.. నారా లోకేష్ ఈ పర్యటనకు వెళ్లారు. నమ్మకం ఇదీ..రాఘవేంద్ర మఠాన్ని దర్శించుకునేవారికి పలు నమ్మకాలు ఉన్నాయి. వృత్తి, ఉద్యోగాల్లో మరింత పురోభివృద్ధి కోరుకునేవారు.. ఈ మఠానికి వస్తే.. సాధిస్తారన్న నమ్మకం ఉంది. అదేవిధంగా మానసిక ప్రశాంతత కోరుకునేవారు ఈ మఠాన్ని ప్రత్యేకంగా ఎంచుకుని వస్తారు. సినీ దర్శకుడు రాజ మౌళి, సంగీత దర్శకుడు కీరవాణి తోపాటు.. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు వంటివారు కూడా.. తరచుగా మంత్రాలయం దర్శిస్తూ ఉంటారు. కేవలం సినీ రంగానికి చెందినవారే కాకుండా.. రాజకీయ నాయకులు ఎక్కువగా ఇక్కడకు వస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ తాజాగా ఇక్కడ పర్యటించారని తెలుస్తోంది.

## ఆశలు ఆవిరి.. విగతజీవులుగా ఆ ఎనిమిది మంది!



**ఉత్తరప్రదేశ్, జారండ్ :** ఎక్కడో ఉత్తరప్రదేశ్, జార?ండ్ రాష్ట్రాల నుంచి పొట్టకూటి కోసం వందల కిలోమీటర్ల దూరం వచ్చారు. బతుకుదెరువు కోసం వస్తే బతుకే లేకుండా పోయింది పాపం. చేస్తున్న పనే ప్రాణం తీయడం, అక్కడే సజీవ సమాధి కావడం అందరినీ కలిచివేస్తోంది. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్ బీసీ) టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు సజీవ సమాధి అయినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. మొదట్లో వారు జీవించే ఉండొచ్చని భావించినా..రోజురోజుకూ సొరంగం లోపలి పరిస్థితి చూసినవారికి కార్మికులు బతికుండే అవకాశాలు లేవని అర్థమైపోయింది. అయినా ప్రయత్నాలు మానలేదు.ఇందులో భాగంగా శుక్రవారం ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ నిపుణులు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్(జీపీఆర్) టెక్నాలజీ, డాప్లర్ స్కానింగ్ ల ద్వారా మట్టి కింద చిక్కుకున్న వారి కోసం ప్రత్యేకంగా అన్వేషణ చేపట్టగా శనివారం క్లారిటీ వచ్చింది. సొరంగంలో పైకప్పు కూలిన రోజు టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం), కట్టర్ల మధ్య పనిచేస్తున్న వారు బయటపడలేకపోయినట్టు భావిస్తున్నారు. ఒక్కసారిగా పెద్దఎత్తున నీరు, మట్టి సొరంగంలోకి చేరడం, టీబీఎం వెలుపలి భాగానికి చేరుకునే సమయం కూడా లేకపోవడంతో అక్కడే చిక్కుకుపోయారన్న అభిప్రాయం వినిపిస్తోంది. వారంతా సొరంగంలో మూడు మీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు అధికారులు.టన్నెల్ లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్న బృందాల నిపుణులు దాని దిగువన ఊబిలాంటి పరిస్థితులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో ప్రణాళిక లేకుండా ముందుకెళ్తే సహాయ బృందాలు కూడా అందులో చిక్కుకుపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితులు ఎంతో జాగ్రత్తగా పనిచేసే నావికాదళానికి చెందిన కమాండో సేవలు తీసుకోవాలని నిర్ణయించారు. టన్నెల్ లో కట్టర్ ప్రాంతం నుంచి ఊట నీరు భారీగానే వస్తోంది. బురద, మట్టి, రాళ్లను లోకో రైలు వ్యాగన్లలో నింపడానికి అక్కడి నుంచి ట్రాక్ వరకు 300 మీటర్ల దూరం వరకు బృందాలు నీటిలో నడుస్తూ వెళ్లాల్సి వస్తోంది. కార్మికులు కూరుకుపోయిన ప్రాంతాల్లో యాక్షన్ ప్లాన్ రెడీ చేశారు అధికారులు. ఆదివారం ఉదయం నుంచి ఆయా చోట్ల నేరుగా తవ్వకాలు చేపట్టనున్నారు.ఆదివారం సాయంత్రానికి లేదా రాత్రికి నలుగురి మృతదేహాలను వెలికితీయాలనే లక్ష్యంతో బృందాలు పనిచేస్తున్నాయి. ఇక టీబీఎం కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు మరో మూడు, నాలుగు రోజులు పట్టవచ్చని చెబుతున్నారు. ఎక్కడో పుట్టి కూలి కోసం వస్తే అడవుల్లోని సొరంగంలో మట్టిలో కూరుకుపోవడం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# అరెస్టు ఆందోళన.. ముందస్తు బెయిల్ కోసం సజ్జల ఆయన కుమారుడు

**గుంటూరు :** ఐదేళ్ల వైసీపీ సర్కారులో అంతా తానై నడిపించిన వైసీపీ సీనియర్ నేత.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించిన సజ్జల రామక్రిష్ణారెడ్డి.. ఆయన కుమారుడు ఇప్పుడు అరెస్టు ఆందోళనలో ఉన్నారు. తాజాగా వారు కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరుచేయాలని కోరారు. జగన్ సర్కారులో సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరిస్తే.. ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి వైసీపీ సోషల్ మీడియాకు కన్వీనర్ గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.తాజాగా సీనియర్ నటుడు.. వైసీపీ నేత పోసాని క్రిష్ణమురళి అరెస్టు వేళ.. పోలీసు విచారణలో తాను బూతులు తిట్టేందుకు అవసరమైన స్క్రిప్టును సజ్జల రామక్రిష్ణారెడ్డినే సమర్పించారని చెప్పినట్టు వార్తలు రావడం తెలిసిందే . ఈ నేపథ్యంలో సజ్జల.. ఆయన కుమారుడు కోర్టులో ముందస్తు



బెయిల్ కోసం అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు.. పవన్ కల్యాణ్.. లోకేశ్ లను ఉద్దేశిస్తూ పోసాని తిట్టిన తిట్ల వెనుక ఉన్నది తండ్రీకొడుకులే అన్న విషయాన్ని పోసాని పోలీసుల ఎదుట ఒప్పుకున్న వేళ.. ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు పిటిషన్ దాఖలు చేశారు.తాము అమాయకులమని.. పోసాని క్రిష్ణమురళి తమ పేర్లను పోలీసుల ముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. "మేం అమాయ కులం. మమ్మల్ని అనవసరంగా ఈ కేసులోకి లాగుతున్నారు. కస్టడీలో పోసాని చెప్పిన వివరాలు మినహా.. మాకు ఈ నేరంలో పాత్ర ఉందనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు" అని పేర్కొన్నారు. రాజకీయ ప్రతీకారంతో మమ్మల్ని తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా వెల్లడించారు.తమకు గుంటూరు జిల్లాలో.. పులివెందులలో శాశ్వత నివాసాలు ఉన్నా యని.. తప్పించుకునే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. అవస˜రమై నప్పుడు దర్యాప్తు అధికారి ఎదుట హాజరవుతామని.. ఈ అం శాల్ని పరిగణలోకి తీసుకొని తమకు ముందస్తు బెయిల్ మం జూరు చేయాలంటూ వారు హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లోనే లారీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం..




**ఖమ్మం:** పోలీస్ స్టేషన్ పైనుంచి లారీ డ్రైవర్ దూకిన ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ కాలనీచోటు చేసుకుంది. పెనుబల్లిలో పోలీసులు ఇవాళ(ఆదివారం) డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు వాహనాలను ఆపి వారికి టెస్టులు చేశారు. అతిగా మద్యం తాగి పట్టుపడిన వారిని కౌన్సిలింగ్ నిమిత్తం స్టేషన్‌కు తరలిస్తున్నారు. అయితే అదే సమయంలో డ్రైవర్ జీవన్ కుమార్ తన లారీ నడుపుకుంటూ పోలీసులు తనిఖీలు చేసే మార్గానికి వెళ్లాడు. జీవన్ పూటుగా మద్యం సేవించి ఉండడాన్ని గమనించిన పోలీసులు అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేశారు. దీంతో అతను పరిమితికి మించి మందు తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో అతన్ని వీఎం బంజర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే పోలీసులు తనపై దాడి చేసి చిత్రహింసలు పెట్టారని ఆరోపిస్తూ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్టేషన్ భవనం పైకి ఎక్కి అక్కడ్నుంచి ఒక్కసారిగా దూకేశాడు. దీంతో బాధితుడికి తీవ్రగాయాలు అయ్యాయి.

# జెలెన్ స్కీ ఎవరు? ఆయన బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఇంత ధైర్యమెక్కడిది?

**అమెరికా:**అమెరికా గడ్డపై.. వైట్ హౌస్ లో అమెరికా అధ్యక్షుడితోనే నేరుగా గొడవపడి వార్తల్లో నిలిచాడు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్ స్కీ. రష్యాతో మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న ఈ దీశాలి ఏకంగా అమెరికా అధ్యక్షుడిని ఎదురించడం హాట్ టాపిక్ గా మారింది. దీంతో అసలు ఈ జెలెన్ స్కీ ఎవరు? అతడి బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై అందరూ ఆరాతీస్తున్నారు.



-జెలెన్ స్కీ ఎవరంటే?ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ ఒక అసాధారణ నాయకుడు. రాజకీయాల్లో ప్రవేశించే ముందు ఆయన టెలివిజన్ రంగంలో నటుడిగా, స్టాండప్ కమెడియన్‌గా పని చేశారు. 1978లో జన్మించిన జెలెన్స్కీ యూదు మతానికి చెందినవారు. ఆయన కుటుంబం హోలోకాస్ట్ సమయంలో జర్మనీలో నాజీల చేతిలో తీవ్రంగా నష్టపోయింది. అయితే జీవితం ఆయనకు కొత్త మార్గాన్ని ఇచ్చింది.- రాజకీయ ప్రవేశం - విజయపథంజెలెన్స్కీ 2018లో అవినీతికి వ్యతిరేకంగా పెద్ద క్యాంపెయిన్ ప్రారంభించారు. ప్రజలకు సమగ్ర పరిపాలన అందించాలనే లక్ష్యంతో అనే రాజకీయ పార్టీని స్థాపించారు. 2019లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఆయన ఘనవిజయం సాధించి ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాజ్యాంగాన్ని మారుస్తానని, అవినీతిని నిర్మూలిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.- ఆస్తి, వ్యక్తిగత జీవితంజెలెన్స్కీ సంపద గురించి కూడా చర్చ జరుగుతూనే ఉంది. ఆయన ఆస్తి రూ.260 కోట్లకు పైగా ఉందని సమాచారం. అయినప్పటికీ, దేశ సంక్షోభ సమయంలో ఆయన వ్యక్తిగత లాభాల కంటే ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.- కరోనా సవాల్.. యుద్ధ భయంజెలెన్స్కీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2020లో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసింది. ఉక్రెయిన్ లో కూడా కోవిడ్-19 ప్రభావం తీవ్రంగా కనిపించింది. ఆ విపత్తు సమయంలో ఆయన ప్రభుత్వ విధానాలను మారుస్తూ, ప్రజలకు సహాయంగా నిలిచారు.అయితే 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించింది. ఇది జెలెన్స్కీకి అతిపెద్ద సవాలుగా మారింది. ఆయన స్వయంగా సైనిక దుస్తులు ధరించి, కదనరంగంలోకి దిగారు. ఉక్రెయిన్ ప్రజలను ఏకతాటిలో పెట్టి దేశాన్ని రక్షించేందుకు కృషి చేశారు.- అంతర్జాతీయ మద్దతు విమర్శలుజెలెన్స్కీ అమెరికా సహా పశ్చిమ దేశాల నుంచి భారీగా ఆర్థిక , ఆయుధ సహాయం పొందారు. అమెరికా నుంచి రూ.లక్షల కోట్ల సాయాన్ని తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అయితే ఆయన విమర్శకులు మాత్రం ఆయనను యుద్ధకాంక్ష గల వ్యక్తిగా అభివర్ణిస్తున్నారు. మరోవైపు, ఆయన మద్దతుదారులు ఆయనను ధైర్యమైన నాయకుడిగా ప్రశంసిస్తున్నారు.- జెలెన్స్కీ: శక్తివంతమైన నాయకత్వంఅమెరికా అధ్యక్షుడితో వివాదానికి కూడా వెనుకాడని ధైర్యం, ప్రజల కోసం పనిచేయాలనే నిబద్ధత జెలెన్స్కీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయి. ఉక్రెయిన్ ప్రజలు ఆయన నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ యుద్ధం ఎటువైపు వెళ్లబోతుందో తెలియదు, కానీ జెలెన్స్కీ తన నాయకత్వ గుణాలతో ప్రపంచ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు.

# 'వీహెచ్' పెద్ద ప్లాన్లే వేస్తున్నాడే.. కాంగ్రెస్ నే షేక్ చేశాడుగా!



**అమరావతి :**ఎనిమిది పదుల వయసు.. ఈ వయసులో ఏ నేత అయినా కృష్ణా రామా అనుకుంటూ వృద్ధాప్య జీవితాన్ని వెళ్లదీస్తారు. రాజకీయాల్లో రిటైర్ అయిపోయి తన అనుభవాన్ని తన వాం ˘సులకు పంచుతుంటారు. ఆయన పని కూడా అయిపో యిందనుకున్నారు. కానీ కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు అందరికీ షాక్ ఇస్తున్నాడు. ఇటీవల సడెన్ గా ఏపీ సీఎం చంద్రబాబును కలవడం.. తర్వాత తెలంగాణలో తన మున్నూరు కాపు కులం నేతలను సీక్రెట్ గా మీటింగ్ పెట్టి పెద్ద ప్లానింగ్ చేయడం చూసి కాంగ్రెస్ వర్గాల్లో అంతా షాక్ అయిన పరిస్థితి నెలకొంది. వీహెచ్ అసమ్మతి రాజేస్తున్నాడా? కాపులను ఏకం చేసి పోరాటం చేస్తున్నాడా? అన్న విషయాలు హాట్ టాపిక్ గా మారాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు (వీహెచ్) తన రాజకీయ భవిష్యత్తుపై అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్ళీ చురుకుగా వ్యవహరిస్తున్నారు. వయసు పైబడిన కారణంగా ఆయన ఇకపై యాక్టివ్ గా లేకపోవచ్చని భావించిన వారి ఊహలకు అందనంతగా ఆయన శనివారం తన ఇంటిలో నిర్వహించిన సమావేశం ద్వారా పెద్ద రాజకీయ చర్చకు తెరలేపారు.

- మున్నూరు కాపుల ఐక్యత కోసం సమావేశంవీహెచ్ తన సామాజిక వర్గమైన మున్నూరు కాపు నాయకులను సమావేశానికి పిలిపించగా, వివిధ పార్టీలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీకి చెందిన మున్నూరు కాపు నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా మున్నూరు కాపుల ఐక్యతపై దృష్టి సారించడంతో పాటు, వారికి రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం లభించేలా చేయాలని నిర్ణయం తీసుకున్నారు.-ఒకతాటి మీదకు అన్ని పార్టీల నేతలుసమావేశంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కమిటీలో అన్ని పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు భాగస్వామ్యం కలిగి ఉంటారు. అంతేకాకుండా, కుల గణనపై కూడా చర్చించగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రేవంత్ సర్కారును సన్మానించాలన్న ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే, మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం లేని ప్రస్తుత మంత్రివర్గాన్ని గమనించి, నేతలు రేవంత్ సర్కారు మంత్రి పదవి ఇస్తే మాత్రమే సన్మానిద్దామని నిర్ణయించుకున్నారు.- ఎమ్మెల్సీ కోటాలో మున్నూరు కాపులకు ప్రాధాన్యంత్వరలో జరగనున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మున్నూరు కాపులకో సీటు కేటాయించాలని సమావేశంలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంలో మంచి పలుకుబడి ఉన్న వీహెచ్, ఈ సమావేశం ద్వారా మళ్ళీ క్రియాశీలకంగా మారాలని ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో మున్నూరు కాపుల కోటాలో ఎమ్మెల్సీ సీటు వీహెచ్‌కి ఇవ్వడంతో పాటు, మంత్రివర్గంలో కూడా ఆయనకు స్థానం కల్పించాలని మున్నూరు కాపు నేతలు తీర్మానించారు.- వి.హనుమంతరావు వ్యూహం ఫలిస్తుందా? తన సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్న భావనను నొక్కి చెబుతూ, తన పేరును నేతల ద్వారా తెరపైకి తీసుకురావడంలో వీహెచ్ సక్సెస్ అయ్యారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన వ్యూహం ఎంతవరకు ఫలిస్తుంది, కాంగ్రెస్ అధిష్ఠానం దీనిపై ఎలా స్పందిస్తుంది అన్నది చూడాల్సిన విషయం. ఏది జరిగినా, వీహెచ్ మళ్ళీ తన రాజకీయ ప్రయాణంలో కీలక మలుపు తిరిగినట్టే.

# ఏపీ అంటే అప్పు చేసి పప్పుకూడు ?

**అమరావతి :**ఉమ్మడి ఏపీకి అప్పులు ఉన్నా తీర్చే సదుపాయాలు ఉన్నాయి. అతి పెద్ద రాజధాని హైదరాబాద్ ఉండడమే ఒక ధీమాగా ఉండేది. ఇక విభజనతో చూస్తే ఏపీ దారుణంగా నష్టపోయింది అనే చెప్పాలి. విభజన చట్టం లోని హామీలేవీ పూర్తిగా అమలు కాలేదు. ఉమ్మడి ఆస్తుల లెక్కలు తేలలేదు.ఏపీలో ఏకంగా తొంబై వేల అప్పులతో 18 వేల దాకా రెవిన్యూ లోటుతో 2014లో విడిపోయింది. అది లగాయితూ అప్పులూ రెవిన్యూ లోటూ అలా పెరుగుతూనే ఉన్నాయి. ఏపీలో తొలి అయిదేళ్ళూ టీడీపీ పాలన సాగింది. అప్పులు దాదాపుగా మూడున్నర నుంచి నాలుగు లక్షల దాకా ఆ ప్రభుత్వం చేసిందని వైసీపీ అధికారంలోకి వచ్చాక లెక్క తేల్చారు.ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక మరో అయిదారు లక్షల కోట్లు అప్పులు చేసిందని చెబుతున్నారు. ఏ విధంగా చూసినా ఏపీ అప్పులు పది లక్షల కోట్ల పై మాటగానే ఉంది. గత తొమ్మిది నెలల టీడీపీ కూటమి పాలనలో ఇప్పటికే లక్షా నలభై వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారని వైసీపీ సహా విపక్షాలు ప్రచారం చేస్తున్నాయి.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 3.22 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ చూస్తే ఏమున్నది గర్వ కారణం అనిపించక మానదన్నది నిపుణుల మాటగా ఉంది. ఏపీ బడ్జెట్ లో ఏకంగా లక్ష కోట్ల రూపాయలు లోటు ఉంది దానిని ఎలా పూడుస్తారు అన్నది చెప్పలేదని అంటున్నాయి విపక్షాలు అలా లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేస్తే కానీ ఈ బడ్జెట్ లోని కేటాయింపులు పూర్తి చేసినట్లు కాదని అంటున్నారు.ఇక్కడ మరో తమాషా ఉంది. ఫలానా దానికి ఫలానా లెక్కన నిధులు అందుతాయని అంచనా వేశారు. కానీ ఆర్థిక సంవత్సరం చివరికి కానీ ఏది ఎంత అందుతుంది అన్నది తేలదు. అలా చూస్తే భారీ బడ్జెట్ గా బయటకు ఇది కనిపిస్తునా వాస్తవాలని ప్రతిబింబించడంలేదని వామపక్షాలు అంటున్నాయి.బడ్జెట్ లో ఎక్కడ నుంచి ఎంత ఆదాయం వస్తుంది అన్నది కూడా చెప్పారు. రూపాయికి 34 పైసలు పన్నుల ద్వారా వస్తుందని అంచనా వేశారు. కేంద్ర పన్నులలో వాటాగా మరో 18 పైసలు వస్తుంది. ఇతర ఆదాయాలను చూపించారు అలా మరో ఆరు పైసలు వస్తుంది. అంటే ఈ మూడూ కలిపిస్తే 58 పైసలు అయింది. అంటే ఇవి కచ్చితంగా దక్కే ఆదాయంగా చూడాలన్న మాట. కేంద్రం ఇచ్చే గ్రాంటులు మరో పది పైసలు కూడా కలుపుకుంటే 68 పైసలు రూపాయికి ఏపీకి దక్కుతుంది.మరో 32 పైసలు మాత్రం లోటు ఉంది. అంటే ఇది 3.22 లక్షల కోట్లలో లెక్క తీసి చూస్తే ఏడాదికి లక్ష కోట్ల రూపాయలు పైగానే లోటు కనిపిస్తోంది. ఇది ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంది. అంటే ఎలా అన్నదే ఇపుడు అర్థం కావడం లేదు అని అంటున్నారు.బడ్జెట్ లో చూస్తే వివిధ రంగాలకు కేటాయింపులు అని పెద్ద అంకెలనే పెట్టారు కానీ అవి ఆచరణకు ఎపుడు వచ్చేది అంటే నిధులు కేటాయించినపుడే అంటున్నారు. మరి నిధులు అంత ఉదారంగా కేటాయిస్తారా అన్నది కూడా మరో చర్చగా ఉంది.దీని మీద ప్రభుత్వం అయితే ఏమీ చెప్పడం లేదు. లోటుని భర్తీ చేయ డానికి ప్రభుత్వానికి ఉన్న మార్గాలు రెండే. ఒకటి భారీగా అప్పులు చేయడం. రెండవది దారుణంగా పన్నులు వడ్డించేసి జనాల మీద బాదుడు మొదలెట్టడం. ఈ రెండింటిలో పన్నులు వేస్తే కనుక జనాల నుంచి రాజకీయంగా ఇబ్బందులు వస్తాయి. ఎంత పన్నులు వేసినా లక్ష కోట్లు సమకూరడం కష్టం కాబట్టి అప్పులు ఎటూ తప్పవు. అలా మొత్తం కూటమి అయిదేళ్ళ పాలన పూర్తి అయ్యేసరికి మరో అయిదు లక్షల కోట్ల రూపాయల అప్పులు తప్పవని అంటున్నారు.




# రూ.1,83,01,500 కోట్లు.. ఏడాదిలో మనోళ్లు దేనికి ఖర్చు చేశారో తెలుసా?



**అమెరికా :**ఏడాది వ్యవధిలో వస్తు సేవల కోసం భారతీయులు ఖర్చు చేసిన మొత్తంపై డెలాయిట్ - ఆర్ఏఐలు తాజాగా విడుదల చేసిన అధ్యయన వివరాలు ఆసక్తికరంగానే కాదు.. ఆశ్చర్యానికి గురి చేసేలా ఉన్నాయని చెబుతున్నారు. 2024లో రూ.1,83 ,01, 500 కోట్ల భారీ మొత్తాన్ని దేశ ప్రజలు వస్తు సేవల కోసం వెచ్చించారని.. అంతకు ముందు ఏడాది (2023లో) ఇది రూ.87,15,000 కోట్లు మాత్రమేనని అధ్యయనం వెల్లడించింది.7.2 శాతం వృద్ధితో అమెరికా.. చైనా.. జర్మనీ కంటే భారత్ వేగంగా ఉన్నట్లు ఈ రిపోర్టు పేర్కొంది. 2026 నాటికి ప్రపంచంలోనే మూడో అతి పెద్ద వినియోగదారుల మార్కెట్ గా అవతరించే దిశగా వెళుతుందని పేర్కొన్నారు. ఇది 2030 నాటికి రూ.20,04,450 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. 2030 నాటికి ఏడాదికి రూ.8.71 లక్షల కంటే ఎక్కువ సంపాదించే భారతీయుల సంఖ్య దాదాపు మూ డు రెట్లు దూసుకెళ్లి 16.5 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు.

# జెండాలు దించేశారు.. రుషికొండ బీచ్ కు ఆ గుర్తింపు రద్దు!



**విశాఖ:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్ గా విశాఖలోని రుషికొ ండకు పేరుండగా.. ఇప్పుడు అంతటి ప్రాధా న్యమున్న గుర్తింపు రద్దయ్యింది. దీనికి గల కారణాలు అత్యంత దారుణంగా ఉన్నాయని అంటున్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి ఊహించని దెబ్బే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి.అవును... రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్ గా రుషికొండకు పేరున్న సంగతి తెలిసిందే. రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్ గా 2022లో ధ్రువీకరించారు. ఆ గుర్తింపును డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ.) సంస్థ అందిస్తుంది.అయితే.. అంతటి ప్రాధాన్యమున్న గుర్తింపు తాజాగా రద్దయ్యింది. దీంతో.. తీరంలోని జెండాలను పర్యాటకశాఖ అధికారులు కిందకు దించేశారు. ఇలా రుషికోండ బీచ్ కు ఇచ్చిన గుర్తింపును ఎఫ్.ఈ.ఈ. సంస్థ అకస్మాత్తుగా రద్దు చేయడంపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ సందర్భంగా ఈ రద్దుకు గల కారణాలు తెరపైకి వచ్చాయి.ఇందులో భాగంగా... కొంతకాలంగా రుషికొండ బీచ్ లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, శునకాలు రావడం, నడక మార్గాలు దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయని.. అదే విధంగా... మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు తీసికట్టుగా మారాయని.. ఈ కారణాల వల్లే గుర్తింపు రద్దయ్యిందని చెబుతున్నారు.ఇంత అధ్వాన్నంగా నిర్వహణ ఉండటంతో.. దీనికి సంబంధించిన ఫోటోలు డెన్మార్ సంస్థకు చేరాయని.. గత నెల 13న ఈ మెయింట్ నెన్స్ పై ఫిర్యాదులు చేశారని అంటున్నారు. దీంతో.. రంగంలోకి దిగిన సంస్థ ప్రతినిధులు ఈ మేరకు పరిశీలించి, గుర్తింపు రద్దు నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.అయితే... దీనిపై ఏపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ, ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించాల్సి ఉంది!

# ఉక్రెయిన్ సంక్షోభం : యుద్ధం ముసుగులో దోపిడీ కథ!

**అమెరికా :**ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితి దయనీయంగా మారింది. దేశం యుద్ధభూమిగా మారిపోయింది, ప్రజలు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. మౌలిక వసతుల ధ్వంసం, నిరాశ్రయులుగా మారిన ప్రజలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం.. ఇవన్నీ ఉక్రెయిన్ సంక్షోభానికి అద్దం పడుతున్న అంశాలు. యుద్ధం వలన దేశం నష్టపోయినదానికంటే ఎక్కువగా విదేశీ శక్తులపై ఆధారపడే పరిస్థితిలోకి దిగజారింది.అమెరికా పెట్టుబడులు.. ఉక్రెయిన్ ఆర్థిక స్వాతంత్ర్యంపై ముప్పుయుద్ధం కారణంగా ఉక్రెయిన్ భారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించాయి. అయితే ఇది ఉచిత సాయమా? అసలు ఉక్రెయిన్ భవిష్యత్తు కోసం ఆ దేశాలను అడ్డుకోవటానికి అమెరికా నిజంగా కృషి చేస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను, సహజ వనరులను తక్కువ ధరకే విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు తమ పెట్టుబడులకు బదులుగా ఉక్రెయిన్ ఖనిజాలపై హక్కులు సాధిస్తున్నాయి. భవిష్యత్తులో ఉక్రెయిన్ తన సైనిక సహకారాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది ఆ దేశ భద్రతా వైపునూ మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉంది.- రష్యా ముప్పు ఇంకా తీరలేదురష్యా నుంచి ఉక్రెయిన్‌కి ముప్పు ఇంకా తగ్గలేదు. భూభాగాలను ఆక్రమించుకోవడం, ఉక్రెయి న్‌పై ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి రష్యా నిరంతరం కృషి చేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులు తాము కోరుకున్నదాన్ని తీసుకుని వెళ్ళిన తర్వాత ఉక్రెయిన్ మరింత అసహాయ స్థితిలో చిక్కుకునే అవకాశముంది. అప్పటివరకు తాము సహాయం చేస్తున్నట్లు కనిపించినా, ఆ తర్వాత ఉక్రెయిన్‌ను పూర్తిగా విడిచిపెట్టే అవకాశాన్ని కొట్టిపారేయలేము.- కొనసాగుతున్న యుద్ధాలు.. ఇతర దేశాలకు గుణపాఠంఉక్రెయిన్ పరిస్థితి ప్రపంచ దేశాలకు ఒక గుణపాఠంగా మారాలి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, స్వలాభాల కోసం పెద్ద దేశాలు ఇతర చిన్న దేశాలను తమ ఆటలోకి లాగుతూ, వారిని వినాశనపు దారిలో నడిపిస్తున్నాయి. ఉక్రెయిన్‌తో జరిగినది, భవిష్యత్తులో మరే దేశానికైనా జరిగే ప్రమాదాన్ని సూచిస్తుంది. అంతర్జాతీయ రాజకీయాల్లో స్వతంత్రంగా వ్యవహరించకపోతే, విదేశీ ఆధీనతలోకి వెళ్లిపోతే, తీరని నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని ఈ ఉదంతం స్పష్టంగా తెలియజేస్తుంది.ప్రపంచ దేశాలు ఈ పరిస్థితిని గమనించి, తమ భద్రత, ఆర్థిక స్వావలంబనపై దృష్టి పెట్టాలి. యుద్ధాల వల్ల ఆర్థికంగా, రాజకీయంగా దేశాలు క్షీణించి, ఇతర దేశాల ఆధీనంలోకి వెళ్లే ప్రమాదం పెరుగుతోంది. ఉక్రెయిన్ గుణపాఠం ద్వారా ఇతర దేశాలు తమ భవిష్యత్తు కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి. లేకపోతే, మరో దేశం కూడా ఉక్రెయిన్ తరహా భవితవ్యాన్ని ఎదుర్కొవలసిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.



# ఏపీ ప్రభుత్వానికి షాక్.. రుషికొండ బీచ్ కు ఆ గుర్తింపు రద్దు!

**రుషికొండ ఆంధ్రప్రదేశ్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వానికి ఊహించని షాక్ తగిలింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్ అయిన విశాఖలోని రుషికొండ బీచ్ కు ఇచ్చిన గుర్తింపు తాత్కాలికంగా రద్దయింది. రుషికొండ వద్ద ఉన్న 600 మీటర్ల తీరప్రాంతాన్ని బ్లూ ఫ్లాగ్ బీచ్ గా 2020 సంవత్సరంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ గుర్తించింది.

రుషికొండ బీచ్ గుర్తింపు రద్దుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపును దక్కించుకున్న తొలి బీచ్ గా రుషికొండ బీచ్ కు గుర్తింపు దొరికింది. ఇక ఈ నేపథ్యంలో తాజాగా దానిని రద్దు చేస్తున్నట్టు వారు ప్రకటించడం ఒక షాక్ అనే చెప్పాలి. ఏపీలోని రుషికొండ బీచ్ కు ఇచ్చిన గుర్తింపును అకస్మాత్తుగా రద్దు చేయడం పట్ల తీవ్ర చర్చ కొనసాగుతుంది.బ్లూ ఫ్లాగ్ గుర్తింపు




రద్దు కావడంతో రుషికొండ బీచ్ తీరంలో ఉన్న బ్లూ ఫ్లాగ్ జెండాలను ఏపీ పర్యాటక శాఖ అధికారులు నిన్న కిందికి దించేశారు. ఈ బీచ్ ను సరిగా నిర్వహించకపోవడంతోనే ఎఫ్ ఈ ఈ సంస్థకు దీనిపైన ఫిర్యాదులు వెళ్లినట్టుగా సమాచారం. దీంతో రంగంలోకి దిగిన సంస్థ ప్రతినిధులు తాజా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది.రుషికొండ బీచ్ గుర్తింపు రద్దుకు కారణమీదేరుషికొండ బీచ్ లో గత కొంతకాలంగా కుక్కలు ఎక్కువగా తిరగడం, బీచ్ లో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, తీరంలో భారీగా ఉన్న వ్యర్థాలు తీయకపోవడం, బీచ్ లో ఉన్న టాయిలెట్స్ ను, డ్రెస్ చేంజింగ్ రూమ్ లను శుభ్రంగా మెయింటైన్ చేయకపోవడం వంటి అనేక కారణాలు బ్లూ ఫ్లాగ్ హోదా రద్దుకు కారణమని చెబుతున్నారు.మెయింటెనెన్స్ లేని కారణంగా గుర్తింపు తాత్కాలిక రద్దురుషికొండ బీచ్ కి వచ్చిన స్థానికులతోపాటు పర్యాటకులు కూడా బీచ్ నిర్వహణ అధ్వానంగా మారిందని కొన్ని ఫోటోలు తీసి డెన్మార్క్ సంస్థకు గత నెల 13వ తేదీన ఫిర్యాదు చేయగా సరిగ్గా మెయింటెనెన్స్ లేని కారణంగా రుషికొండ బీచ్ కు ఇచ్చిన బ్లూ ఫ్లాగ్ గుర్తింపును తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి యువకుడితో జంప్

**మేడ్చల్ జిల్లా :**సోషల్ మీడియా మంచి కోసం వాడుకుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది. కానీ, సరదా కోసం, అనవసర పరిచయాల కోసం అర్రులు చాస్తే జీవితాలు నాశనం అవుతాయి. సోషల్ మీడియా పరిచయాలు ఎంత ప్రమాదకరమో ఇటీవల పలు ఘటనలు చూస్తూనే ఉన్నాం. కానీ, చాలా మంది మాత్రం సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తులతో సంబంధాలు పెట్టుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తాజాగా, ఓ మహిళ కట్టుకున్న భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి.. సోషల్ మీడియా పరిచయమైన యువకుడితో పరారైంది. ఈ ఘటన మేడ్చల్ జిల్లాలో చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడుకు చెందిన గోపి (22) కంప్యూటర్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వచ్చాడు. నరగంలోని కూకట్‌పల్లిలోని ఓ హాస్టల్ ఉంటూ కంప్యూటర్ కోర్స్ నేర్చుకుంటున్నాడు.




ఈ నేపథ్యంలోనే మేడ్చల్ జిల్లాలోని పేట్ బషీరాబాద్ కు చెందిన సుకన్య (35)కు సోషల్ మీడియాలో పరిచయం

ఈ పరిచయం కాస్త.. స్నేహం, ప్రేమగా మారింది. వీరిద్దరూ రోజూ ఫోన్లో మాట్లాడుకునేవారు. సుకన్యకు అప్పటికే వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయినా, గోపి లేకుండా ఉండలేనని భావించిన సుకన్య.. ప్రియుడు గోపితో పారియేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 5న ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సుకన్య.. గోపితో కలిసి ఉంటోంది.తన భర్య సుకన్య కనిపించకపోవడంతో భర్త జయరాజ్ ఆందోళనకు గురయ్యాడు. వెంనటే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా గోపితో సుకన్య వెళ్లినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే జయరాత్ వారి కోసం తీవ్ర గాలింపు చేపట్టాడు. కాగా, ఆక్సిజన్ పార్క్ వద్ద బైక్ పై వెళుతూ అతనికి గోపి, సుకన్య కనిపించారు. దీంతో వారిని పట్టుకునేందుకు ప్రయత్నం చేశాడు జయరాజ్.భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి సోషల్ మీడియాలో పరిచయమైన ప్రియుడితో పారిపోయిన వివాహితమేడ్చల్ జిల్లా పేట్ బాషీరాబాద్ పీయస్ పరిధిలో గతనెల 5న తన భార్య సుకన్య(35) కనిపించడం లేదంటూ మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చిన భర్త జయరాజ్‌తన భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి సోషల్ మీడియాలో పరిచమైన

# అనుచరుడి పాడె మోస్తూ కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి..



**ఖమ్మం జిల్లా :**తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు, మాజీ జడ్పీటీసీ గాదె సత్యం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం నాడు ఆయన మృతి చెందగా శనివారం నాడు అంత్యక్రియలు నిర్వహిం చారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సత్యం కుటుంబసభ్యులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఆయన మృతదేహానికి నివా ళులర్పించేందుకు మంత్రి తుమ్మల వచ్చారు. అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆ తర్వాత అంత్యక్రియల్లో సైతం పాల్గొని వైకుంఠధామం వరకు పాడె మోశారు. మంత్రితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మృ తుడి కుటుంబానికి మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపి.. వారికి అండగా ఉంటానని హామీ ఇ చ్చారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో మారింది.

# ఏపీలో లారీలు ఆపి ఆయుధాలతో

## అర్ధరాత్రి మహిళా అఘోరీ హల్చల్!

**నెల్లూరు :**సికింద్రాబాద్లో ముత్యాలమ్మ ఆలయం పైన దుండగులు దాడి అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ఒక మహిళ అఘోరి హల్చల్ చేసిన విషయం తెలిసిందే. ఇక తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రధాన ఆలయాలన్నీ తిరుగుతూ వెళ్లిన ప్రతి చోట ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే వచ్చింది. శ్రీకాళహస్తిలో బట్టలు లేకుండా దర్శనానికి వెళ్తానని సిబ్బందితో గొడవకు దిగింది.ఎక్కడికి వెళ్ళినా అఘోరీ హల్చల్‌తనను దర్శనానికి వెళ్ళనివ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ పెట్రోల్ డబ్బా పట్టుకుని హల్చల్ చేసింది. ఇక అక్కడ ఆలయ సిబ్బంది మహిళా అఘోరీకి నచ్చజెప్పి బట్టలు వేసుకుని దర్శనం చేసుకోవాలని చెప్పడంతో అక్కడ గొడవ సద్దుమణిగింది. ఇక ఆ తర్వాత వేములవాడలో కత్తి తీసుకొని పలువురిని భయపెట్టింది.లిప్ లాక్ సీన్స్ తర్వాత హీరోయిన్లు ఏం చేస్తారో తెలుసా..?లారీ డ్రైవర్ల పై విరుచుకుపడిన అఘోరిపోలీసులు రంగ ప్రవేశం చేసి మళ్లీ అఘోరికి నచ్చచెప్పి పంపించారు. ఎక్కడికి వెళ్లినా ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉన్న అఘోరి మళ్ళీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ంలో హల్చల్ చేసింది. తాజాగా నెల్లూరు జిల్లా లోని జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ల పై విరుచుకుపడిన అఘోరి చిల్లకూరు మండలంలో టోల్ ప్లాజా వద్ద ఎద్దుల లోడ్ తో వెళుతున్న మూడు లారీలను అడ్డగించింది.ఆయుధం పట్టుకొని అఘోరీ రచ్చవాహనాలను ఆపి హల్చల్ చేసిన అఘోరి మూడు వాహనాలలో ఎద్దులను తీసుకెళ్తున్న క్రమంలో సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్లాలని వారిపైన మండిపడింది. వారు తాము రైతులమని చెప్పినా వినకుండా రచ్చ చేసింది. కత్తులు, శూలాలతో అఘోరీ హల్చల్ చేసింది. చెన్నై నుండి విజయవాడ వెళ్తూ మార్గమధ్యలో అఘోరి ఒక ఆయుధం పట్టుకొని లారీ డ్రైవర్లపై విరుచుకుపడడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అఘోరికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.అఘోరీకి నచ్చజెప్పిన హిజ్రాలుఎంతకీ అఘోరి చెప్పింది వినకపోవడంతో స్థానిక హిజ్రాలను అఘోరితో మాట్లాడాలని చెప్పారు. దీంతో వారు అఘోరితో మాట్లాడి అక్కడ నుంచి పంపించడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి తీసుకున్నారు. ఏది ఏమైనా అఘోరి ఎక్కడికి వెళ్లినా ఏం చేసినా సెన్సేషన్ క్రియేట్ చేయడం మాత్రం మామూలు అయిపోయింది.

# ఆశా కార్యకర్తలకు కూటమి సర్కారు తీపి కబురు..



**అమరావతి :**ఏపీలోని ఆశా కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. గర్భి ణులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో కీలకంగా వ్యవహ రిస్తున్న వీరికి.. ప్రభుత్వ ఉద్యోగుల లానే పలు వెసులుబాట్లు కల్పి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రాట్యుటీ, వేతనంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరుకు ఆమోదం తెలిపింది. అలానే ఉద్యోగ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్లు అధికారులు స్పష్టం చేశారు.30 ఏళ్లపాటు పనిచేసిన ఆశాలకు గ్రాట్యుటీ కింద రూ.1.50 లక్షల వరకు చెల్లించేందుకు సీఎం ఆమోదం తెలిపారు. ఆశాలకు గ్రాట్యుటీ విధానం ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేకపోయినా ఏపీలో అమలు చేయనున్నారు. ప్రసూతి సెలవుల కింద తొలి కాన్పు సమయంలో 3 నెలలు, రెండో కాన్పు సమయంలో మరో 3 నెలల చొప్పున అధికారికంగా సెలవులు మంజూరు చేయనున్నారు.

# 'మామునూర్ ఎయిర్ పోర్ట్ ' క్రెడిట్ ఎవరిది? ఇప్పుడు ఇదే లొల్లి?



**మామునూర్ :** కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సాటి తెలుగు రాష్ట్రం తెలంగాణకు 'మామునూర్ ' ఎయిర్ పోర్ట్ రావడంలో కీలక పాత్ర పోషించారు. అన్ని అనుమతులు ఇచ్చేశారు. తెలంగాణకు తీపి కబురును అందించారు. ఇక వరంగల్ లో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ విమానాశ్రయానికి కావాల్సిన భూములు, నిధులను రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాగా అందజేయడంతో ఈ ఎయిర్ పోర్ట్ పట్టాలెక్కింది. అయితే ఇప్పుడు దీని క్రెడిట్ కోసం కాంగ్రెస్, బీజేపీలు కొట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. తాంబూలాలు ఇచ్చిన రామ్మోహన్ నాయుడు కు బీజేపీ, కాంగ్రెస్ తన్నుకు చస్తున్న తీరు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది.మామునూరు ఎయిర్ పోర్టు తమ వల్లే వచ్చిందంటూ తెలంగాణలోని వరంగల్ లో అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఉదయం ఘనంగా సంబరాలు నిర్వహించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీ బీజేపీ శ్రేణులు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసేందుకు మామునూర్ ఎయిర్ పోర్టు వద్దకు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ అనూహ్య పరిణామాన్ని తెలుసుకున్న పోలీసులు తక్షణమే అక్కడికి చేరుకుని పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నించారు.– ఎయిర్ పోర్టు కోసం ఎవరి బాధ్యత ఎంత ఎయిర్ పోర్టును ఏర్పాటు చేయాలని కోరడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. అయితే, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. ఈ నేపథ్యంలో, మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ వంతు పాత్ర పోషించాయి. ఈ సందర్భంలో, బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు చేసుకోవడం మొదలుపెట్టాయి..–రామ్మోహన్ నాయుడు కీలకపాత్రకేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా టీడీపీ యువ నేత కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత పౌర విమానయాన శాఖ కార్యకలాపాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. మామునూరు ఎయిర్ పోర్టు అమలుకు కేంద్రం త్వరితగతిన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతిపాదనలను ఆయన అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, వాటిని అమలు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఆయనకు దక్కాల్సిన క్రెడిట్‌ను బీజేపీ, కాంగ్రెస్ లాక్కోవాలనే ప్రయత్నం చేస్తున్నాయా? అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటు రాష్ట్ర ప్రజలకు గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. అయితే, ఈ విజయాన్ని రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని మానుకుని, ప్రజాసేవకే తమ ప్రాధాన్యాన్ని కేటాయించాలి.

# రఘురామ కేసులో బిహార్ లింకు? ఐపీఎస్ అధికారికి నోటీసులు

**బిహార్ :**డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో పోలీసులు కీలక ముందడుగు వేశారు. ఈ కేసుతో లింకు ఉన్న బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను విచారణకు రమ్మంటూ పోలీసులు వాట్సాప్, ఫ్యాక్స్ ద్వారా నోటీసులు జారీ చేశారు. గతంలో ఏపీలో సీఐడీ డీఐజీగా పనిచేసిన సునీల్ నాయక్ అప్పటి ఎంపీ రఘురామరాజును హైదరాబాద్ లో అరెస్టు చేసి రాష్ట్రానికి తెచ్చిన సమయంలో కీలకంగా వ్యవహరించారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఆయన సాక్ష్యం కీలకం కానుందని చెబుతున్నారు.

డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ప్రకాశం ఎస్పీ దామోదర్ విచారణాధికారిగా వ్యవహరిస్తున్న ఈ కేసులో విచారణకు రావాల్సిందిగా బిహార్ క్యాడరుకు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ కు నోటీసులు జారీ చేయడం సంచలనం రేపుతోంది. సునీల్ నాయక్ గతంలో డిప్యూటేషన్ పై ఏపీ సీఐడీలో డీఐజీగా



పనిచేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన డిప్యుటేషన్ రద్దు చేసుకుని సొంత క్యాడర్ బిహార్ వెళ్లిపోయారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ పై రఘురామ సీఐడీ అధికారులపై గుంటూరు నగరంపాలెం పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఈ కేసులో ఇప్పటికే రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత గుడివాడ టీడీపీలో కీలక నేతగా పనిచేస్తున్న తులసిబాబును అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. తనపై వేధింపులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారని రఘురామ ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అప్పటి సీఐడీ డీఐజీ సునీల్ నాయక్ ను విచారించేందుకు పోలీసులు సిద్ధమవడం చర్చనీయాంశమవుతోంది. రఘురామను హైదరాబాద్ లో అరెస్టు చేసి గుంటూరు సీఐడీ కార్యాలయానికి తీసుకొచ్చినప్పుడు సునీల్ నాయక్ వచ్చారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇప్పటికే నమోదు చేసిన వాంగ్మూలాలు ఆధారంగా సునీల్ నాయక్ పాత్రపైనా ప్రశ్నించే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. సునీల్ నాయక్ ప్రస్తుతం బిహార్ అగ్నిమాప విభాగంలో డీఐజీగా పనిచేస్తున్నారు.

# మనకు వందే భారత్ స్లీపర్- రూట్ ఇదే?



**కాచిగూడ :**దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల దూకుడు కొనసాగుతోంది. సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ సెమీ హైస్పీడ్ రైళ్ల సర్వీసులను కేంద్ర ప్రభుత్వం ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు పలు రైళ్లు పట్టాలెక్కాయి. వేర్వేరు రాష్ట్రాలు/నగరాల మధ్య పరుగులు పెడుతున్నాయి.సాధారణ రైళ్లల్లో ఇప్పటివరకు లేని కొన్ని ప్రత్యేకతలు, వేగం.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఉండటం వల్ల వాటికి డిమాండ్ పెరుగుతోంది. ఆక్యుపెన్సీ రేషియో భారీగా ఉంటోంది. సాధారణ రైళ్లతో పోల్చుకుంటే టికెట్ ధర అధికమే అయినప్పటికీ– త్వరితగతిన గమ్యస్థానాలకు చేరడానికి వందే భారత్‌ను ఆశ్రయిస్తోన్నారు ప్రయాణికులు.ప్రయాణికుల నుంచి లభిస్తోన్న అపూర్వ ఆదరణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వందే భారత్‌లో కీలక మార్పులను తీసుకుని రానుంది. వారికి మరింత అనుకూలంగా తీర్చిదిద్దుతోంది. కొత్తగా స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తీసుకుని రావడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి వందే భారత్ స్లీపర్‌లో. ఇందులో 613 బెర్తులతో 11 ఏసీ 3–టయర్ కోచ్‌లు, 188 బెర్తులతో నాలుగు ఏసీ 2–టయర్ కోచ్‌లు, 24 బెర్తులతో ఒక ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. జీఎఫ్ఆర్‌పీ ప్యానెళ్లు, ఆటోమేటిక్ ఎక్స్‌టీరియర్ పాసింజర్ డోర్లు, సెన్సర్ ఆధారంగా పని చేసే ఇంటర్ కమ్యూనికేషన్ డోర్లు, అత్యాధునిక సదుపాయాలను కలిగివుండటం ఈ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకత.ప్రతి బెర్త్‌కూ యూఎస్‌బీ ఛార్జింగ్ పిన్, రీడింగ్ బల్బ్, దివ్యాంగులకు ప్రత్యేక బెర్తులు– టాయ్‌లెట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, ఇన్‌సైడ్ డిస్‌ప్లే ప్యానెల్స్, సెక్యూరిటీ కెమెరాలు, ఫస్ట్ క్లాస్ ఏసీలో హాట్ వాటర్ సౌకర్యం అందుబాటులో ఉంటాయి.కాగా కాచిగూడ లేదా నాంపల్లి నుంచి మైసూరుకు వందే భారత్ స్లీపర్‌ను ప్రవేశ పెట్టాలనే ప్రతిపాదనలు రైల్వే అధికారుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. అత్యంత రద్దీ మార్గం కావడం, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు ఈ రెండు నగరాల మధ్య ఈ ఎక్స్‌ప్రెస్ నడిపించాలనే ప్రతిపాదనలను రూపొందిస్తోన్నట్లు చెబుతున్నారు. దీనిపై ప్రయాణికుల అభిప్రాయాలను కూడా సేకరిస్తోన్నారని అంటున్నారు.ఇప్పటికే కాచిగూడ– యశ్వంత్‌పూర్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. తెల్లవారు జామున 5:45 నిమిషాలకు కాచిగూడ నుంచి బయలుదేరే నంబర్ 20703 వందే భారత్ రైలు మధ్యాహ్నం 2 గంటలకు యశ్వంత్‌పూర్‌కు చేరుకుంటుంది. మధ్యాహ్నం 2:45 నిమిషాలకు బయలుదేరే నంబర్ 20704 ఎక్స్‌ప్రెస్ రాత్రి 11 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది.కొత్తగా నడిపించదలిచిన వందే భారత్ స్లీపర్‌ను మైసూరు వరకూ నడిపించాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి అనుగుణంగా కాచిగూడ నుంచి బెంగళూరు మీదుగా మైసూరు వరకు కొత్త వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రూట్‌ను ఖరారు చేయవచ్చని సమాచారం.

# ఓల్డ్ సిటీకి పండగ కళ..



**హైదరాబాద్ :**ముస్లింలు జరుపుకొనే అతి పెద్ద పండుగ.. రంజాన్. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తిశ్ర ద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండగ సందడి ఆరంభమైంది. నెలవంక కనిపించడంతో నేటి నుంచి ఉపవాస దీక్షలు మొదలయ్యాయి.ముస్లింలు నెల రోజుల కాలాన్ని లెక్కించడానికి క్యాలెండర్‌కు బదులుగా చంద్రుడిని ఆధారంగా తీసుకుంటారు. నెలవంక దర్శనంతో ఆరంభం అయ్యే రంజాన్ ఉపవాస దీక్షలను మళ్లీ.. చంద్ర దర్శనం తరు వాతే ముగిస్తారు. ఆ మరుసటి రోజే పండగను జరుపుకొంటారు. నెల రోజుల తరువాత కూడా చంద్రుడు కనిపించకపోతే– మరో రోజు ఉపవాస దీక్షలను కొనసాగిస్తారు.భారత్‌లో శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేపట్టారు ముస్లింలు. నెలవంక కనిపించనట్లు ఢిల్లీ జామా మసీదు ఇమామ్, లక్నో షాహి ఇమామ్ వెల్లడించారు.రంజాన్ మాసం ప్రారంభమౌతున్న సందర్భంగా ముస్లింలకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో చేసే ప్రార్థనలు ఫలించాలని, ఆ అల్లా దయతో అందరికీ మంచి జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ పెట్టారు. ఉపవాస దీక్షలు చేస్తున్న అందరికీ అల్లా దీవెనలు లభించాలని కోరుకుంటోన్నట్లు వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. రంజాన్ చాంద్ ముబారక్ అంటూ నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.కాగా– రంజాన్ చాంద్ కనిపించిన వెంటనే హైదరాబాద్ పాతబస్తీకి ఒక్కసారిగా తాకిడి పెరిగింది. మార్కెట్లన్నీ కళకళలాడాయి. షాపులు రద్దీగా మారాయి. కొనుగోలుదారులతో క్రిక్కిరిసిపోయాయి. చార్మినార్, పరిసర ప్రాంతాల్లో ఈద్ కోలాహలం కనిపించింది.

# సమస్యలు ఎవరికి చెప్పాలో దిక్కుతోచని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు

**-సర్పంచులేరు..కార్యదర్శిలేరు..అధికారులు రారు**
**-గ్రామ పంచాయతీ సిబ్బందికి నెలవారి జీతాలు రాలే...ఇంచార్జ్ కార్యదర్శిలు చేసిన పనులకు బిల్లులు రాలే**
**-సారు మా గ్రామానికి శాశ్వత కార్యదర్శిని నియమించండి అంటూ ప్రజలు అధికారులను కోరుతున్నారు**
**-సమాచార హక్కు చట్టం బోర్డులో చిరునామా రాయడమే మరిచిన అధికారులు**




**చెన్నారావుపేట: 2 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో పలు గ్రామాలకు శాశ్వత కార్యదర్శిలు లేక అటు ఇంచార్జ్ కార్యదర్శిలపై పని భారం ఇటు ప్రజలకు రోజు రోజు సమస్యలు పెరుగుతున్నాయి.సర్పంచ్ పదవి కాలం ముగిసి సంవత్సరం దాటిన రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించేలా లేదు.గ్రామ పరిపాలన వ్యవస్థ పడిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సర్పంచ్ స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించింది.స్పెషల్ ఆఫీసర్లు వారి విధులు నిర్వహిస్తూ గ్రామ పంచాయతీల్లో విధులు చేయడం స్పెషల్ ఆఫీసర్లపై పని భారం పెరిగింది.అంతేకాకుండా పలు గ్రామపంచాయతీలో కార్యదర్శిలు లేక ఇతర గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులపై కూడా పని భారం మోపడంతో సమస్య పరిష్కారాలకు దారి దొరకడం లేదు, చేసిన పనులకు సైతం బిల్లులు రాక అప్పుల్లో కార్యదర్శులు మరియు ఇన్చార్జ్ కార్యదర్శులు గ్రామపంచాయతీలను నడపలేకపోతున్నారు. సమాచార హక్కు చట్టం బోర్డుపై అధికారుల చిరునామా లేక ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పాలో దిక్కుతోచని పరిస్థితి.ఇందులో భాగంగా ఆర్టీఐ నిఘా బృందం దృష్టికి చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామపంచాయతీ గల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, వారి గ్రామానికి శాశ్వత కార్యదర్శి లేరని, అందుకు గాను గ్రామ సమస్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని గ్రామ ప్రజల వివరాల ప్రకారం గ్రామంలో పలు వార్డుల్లో వీధిలైట్లు వెలగడం లేదని, పూర్తిగా శానిటైజేషన్ పనులు జరగడం లేదని, నడి రోడ్డులో మోరిపై ఉన్న సిసి పలికి గుంతగా మారి రోడ్డుపై వెళ్లే వాహనాదారులకు తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, గ్రామపంచాయతీ సిబ్బందికి సైతం కొన్ని నెలలుగా జీతాలు రాక వాళ్ల కుటుంబాన్ని పోషించడమే తీవ్ర కష్టంగా మారిందని తెలిపారు.ఈ విషయంపై ఎంపీడీవో మరియు ఆర్డీవోలు స్పందించి ప్రజల సమస్యలు నివారించడానికి చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు కోరారు.

# ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : మార్చి 2,** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన, కుర్సిగూడ, నాయకపుగూడ గ్రామాల్లో కాలినడకన దాదాపు 20 కి.మీ దూరం పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎఎస్పి.పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్స్ మరియు టీ షర్ట్ పంపిణీ చేసిన ఎఎస్పీ. యువత , ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని వెల్లడించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన , కుర్సిగూడ , లింగగూడ, నాయకపు గూడ గ్రామాలను సందర్శించారు.గిరిజన ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్లు , టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న శంభురావు అనే బాలుని పరామర్శించి త్వరలో ట్రీట్మెంట్ అయ్యేవిధంగా పోలీస్ శాఖ తరపున చూస్తామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించి బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోను కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు.అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహా "రిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించు కోవాలని, పేర్కొ న్నారు.యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని, పిల్లలు , యువతను వారి తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించాలని అని తెలి పారు. విద్య, వైద్యం గురించి సహకారం కోసం పోలీ సులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని, తమకు పోలీస్ శాఖ తర ఫున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.గ్రా మంలో నిషేధిత గంజాయి సాగును పండించవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలి యజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ బుద్దె స్వా మి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ తెగల సాంస్కృతిక పునరుద్ధరణ కోసం "ఆదివాసీ ధార్మిక పరిషత్ " ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి దనసరి సీతక్కకు వినతిపత్రం అందజేత

**సానుకూలంగా స్పందించిన ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క**
**డిప్యూటీ సీఎం, సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ**
**ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చంచు రామకృష్ణ**



**ఖమ్మం, :**మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చంచు రామకృష్ణ, ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు ఈక సులోచన ఆదివారం నాడు హైదరాబాద్ లోని పంచాయతీ రాజ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంచు రామకృష్ణ మాట్లాడుతూ...5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ వర్గాలను ఇతర మతాలకు వేగంగా మార్చడాన్ని ఆపగల అతి పురాతన ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలను రక్షించడానికి ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటే మార్గమని, తద్వారా సంస్కృతి పరిరక్షణ తో పాటు ఏజెన్సీ లో ట్రైబల్ టూరిజం పెరుగుతుందని వివరించారు. ఆదివాసీలు సహజంగానే వారి స్వంత ఆచారాలతో దేవతలను పూజిస్తారని, "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు 5వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీ వర్గాల పెద్దలతో ప్రకృతి దేవత ప్రార్థనా పద్ధతులను మెరుగుపరుస్తుందని, ఏజెన్సీ ప్రాంతాలలో ఇతర మతాలను నిలిపివేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో "ఆదివాసీ ధార్మిక పరిషత్" ప్రతిపాదన జాతీయ స్థాయిలో "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటుకు ఒక రోల్ మోడల్గా ఉంటుందని మరియు దేశవ్యాప్తంగా 12 కోట్ల మంది ఆదివాసీలు వారి దేవత గుర్తింపు మరియు వారి పురాతన ఆచార ఆరాధన పద్ధతులకు గర్వపడతారని తెలిపారు. "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు మరియు శాసనసభ హోదా కోసం, ఆదివాసీ దేవాలయాలు జాతరలను రాష్ట్ర ఎండోమెంట్ శాఖ నియంత్రణలో నుండి తొలగించాలని అన్నారు.సమ్మక్క - సారలమ్మ జాతర, ములుగు(జిల్లా)లోని మేడారం (పూర్వపు వరంగల్) తెలంగాణలో ఇది ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన పండుగ అని భక్తులు ప్రతి ప్రత్యామ్నాయ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్లోని ఇంటీరియర్ ఏజెన్సీకి సుమారు 1 కోటి మంది భక్తులు తరలివస్తారని,ఈ ఆధ్యాత్మిక ప్రదేశంలోనే "ఆదివాసి ధార్మిక పరిషత్" ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు..తెలంగాణ రాష్ట్రంలో "ఆదివాసీ ధార్మిక పరిషత్" సభ్యులుగా 9 ఆదివాసీ తెగల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని ( కోయ, గోండ్, కోలం, పర్ధన్, అంధ్,తోటి నాయక్పోడ్, చెంచు, కొండ రెడ్డి)"ఆదివాసీ ధార్మిక పరిషత్"లో ఆదిలాబాద్లోని గిరిజన కేస్లాపూర్ నాగోబా, ఆదిలాబాద్లోని కోటపరంధోలే జంగుబాయి, రవ్వ కోట లోని అడెల్లి పోచవ్వ రాజరాజేశ్వర స్వామి ,చింతూరులోని నాయక్పోడ్ల లక్ష్మీదేవర, ఖమ్మం, నిర్మల్లోని భీమన్న,గట్టమ్మ చెంచు బైరవపూర్లోని భ్రమరాంబ, సలేశ్వరం లింగమయ్య క్షేత్రాలలో పాటు ఆదిలాబాద్లోని పాట్నాపూర్ పూలాజీ బాబా మందిరం, వరంగల్లోని గుంజేడు ముసలమ్మ మరియు ఆదివాసీ కొయత్తూరు తెగకు చెందిన వారి ఇంటిపేరు గలవారు పూర్వ వరంగల్ మరియు ఖమ్మం జిల్లాలలో నిర్వహించే చంచు బాలకుమారుడు, దనసరి వారి చిక్కెట్లు (పమిడి పడగ) , పర్శిక వారి పగిడిద్దరాజు, కల్తీ వారి గాదెరాజు, పెనకకు చెందిన పగిడిద్దరాజు, సనపకు చెందిన గోవిందరాజులు. జోగ వారి లక్ష్మీదేవి, కుర్సం వారి ఉరియ మాలో, రేగా వారు పిడగ రాజు, కోర్స యొక్క దండిమారి, ఒజ్జ వాటి బంగారు వజ్జయ్య, తుర్స, సువర్ణపాక వారి నాగులమ్మ మొదలైనవి ఉన్నాయి అని అన్నారు. 5వ షెడ్యూల్ ఇంటీరియర్ ఏజెన్సీ అంతటా విస్తరించిన ప్రకృతి దేవత క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి మరియు గిరిజన ఆచారాలు మరియు సంప్రదాయాల ప్రకారం ఆధ్యాత్మిక పద్ధతులను ప్రోత్సహించడానికి "ఆదివాసి ధార్మిక పరిషత్" అన్ని ఆదివాసీ తెగలకు చెందిన కార్యనిర్వాహక సభ్యులతో ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు ఆదివాసీల ఆచారాలు సంప్రదాయాలను ఆచరించే వర్గాల పెద్దల సలహాలు, సూచనలతో అన్ని జాతరలను, పండగలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఆదివాసీ పూజారులు (పురుషులు %ద% మహిళలు ఇద్దరూ) ఆదివాసీ గ్రామ పెద్దలు (సర్పెడి, పటేల్, దొర, వడ్డే,కటేదా) కోసం గౌరవ వేతనం ప్రకటిస్తూ "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు చేయాలని కోరారు. "ఆదివాసీ ధార్మిక పరిషత్" సృష్టి ద్వారా ఏజెన్సీలో ఆదివాసీ దేవత స్థానాలను అభివృద్ధి చేయడమే కాకుండా 5వ షెడ్యూల్ ఏజెన్సీలో ట్రైబల్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తుందని, ఇది నిరుద్యోగ గిరిజన వర్గాలు, యువజన సహకార సంఘాలకు ఆర్థిక వనరుగా ఉంటుందని మరియు 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలో వామపక్ష భావజాలం నుండి ఆదివాసీ యువత దూరం కావడానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆదివాసీలు ఈ దేశ "మూల్ నివాసీలు" మరియు ప్రకృతి దేవత యొక్క మొదటి "పూజారులు" అని అన్ని మానవ శాస్త్రవేత్తలు, మేధావులు మరియు రాజకీయ నాయకులు అంగీకరిస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో భారతదేశంలోని ప్రతి పౌరుడు కూడా అన్ని రంగాలలో వ్యక్తిగత అభివృద్ధి కోసం శాంతి మరియు సోదరభావంతో అన్ని సమాజాలను మనుగడ సాగించడానికి దయచేసి ఆదివాసీలను రక్షించండి దేశం కోసం వారి సంస్కృతి, ఆచారాలు సంప్రదాయాలను రక్షించండి అని అన్నారు. ఆదివారం వినతి పత్రం ఇచ్చిన వారిలో సోయం బాబూరావు మాజీ ఎంపీ, ఆత్రం సక్కు మాజీ శాసనసభ్యులు, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చంచు రామకృష్ణ , ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు ఈక సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి - సీనియర్ సిటిజన్ దంపతులను పరామర్శించిన తలసాని శ్రీనివాస్ యాదవ్



**అమీర్పేట్ : మార్చ్ 2** సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సాయి దంపతులను ,మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. సాయి సతీమణి వరలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇటీవల ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ లోని మోడల్ కాలనీలో గల వారి నివాసానికి వెళ్లి వరలక్ష్మిని కలిసి పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకుంటారని సాయి దంపతులకు ధైర్యం చెప్పారు. వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు మాణిక్ రావు, పార్థసారధి, రాములు, అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, జమీర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థిదశలో ఇష్టపడి కష్టపడితే ఉన్నత శిఖరాన్ని అధిరోహించగలము

**కిసాన్ పరివార్ సీఈవో వివేక్**



**గార్ల: మార్చి 2,** డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( డి ఎస్ ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో రాజకీయవేత్త డాక్టర్ వివేక్ సహకారంతో గార్ల మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాల, ఆశ్రమ పాఠశాల పదోవ తరగతి, ఇంటర్మీడియట్,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు విద్యార్థులకు అందించారు . "డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు శాంతి కుమార్,సాయి కుమార్ "అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వివేక్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కొనియాడారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్న నా వంతు సహకారం చేస్తానని స్పష్టం చేశారు.అదే విధంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.త్వరలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పై జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్ ,శ్రీకాంత్,ఎల్ ఉద్యమకారులు రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,సోమన్న,గార్ల మండల నేతలు బాధవత్ యుగంధర్,భుక్యా శ్రీను,రాంసింగ్, రమేష్,త రుణ్,సామాజిక ఉద్య మకారు తొడేటి శ్రీను,అజ్మీరా వెంకన్న, గంగావత్ శ్రీనివాస్, లక్ష్మణ్,బయ్యారం మండల డి ఎస్ ఎఫ్ ఐ నేతలు దేవేందర్,వినయ్,చరణ్,విష్ణు,పూర్ణేష్,రెడ్డి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ధర్శనం చేసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్



**:-చిన్నగూడూర్ :**మహబూ బాబాద్ జిల్లా చిన్నగూడూర్ మండలం లోని ఉగ్గంపల్లి గ్రామము సేవానగర్ లో ఉన్న మేరామ యాడి సేవాలాల్ మహారాజ్ ల నూతన ఆలయంకు చేరుకొని దర్శనం చేసు కున్నారు,వారితో పాటు శ్రీ కొండం దశరధం శ్రీ గండి బుచ్చిబాబు ,శ్రీ గండి వీరన్న శ్రీ బీసు మల్లేశం ఆర్.ఎం.పి శ్రీ బెల్లంకొండ వెంకన్న గ శ్రీ ఎల్ల మల్లయ్య డాక్టర్ శ్రీ డి యస్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,,108 సర్వే నెంబర్ లో ఉన్న సాగుకు పనికి రాని బందరాళ్ళతో ఉన్న ప్రభుత్వ భూమిని సేవాలాల్ మహారాజ్.మేరామ యాడి గుడి మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం 2013 వ సంత్సరం నుండి అడుగుతున్నాను.ఇదే విషయాన్ని గౌ ఎమ్మెల్యే కి ఈ రోజు వినతి పత్రంఇవ్వటం జరిగింది,ఉన్న భూమిని కేటాయిస్తాను అని హామీఇవ్వటం జరిగింది,వారికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ చైర్మెన్ డి యస్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నక్సల్స్ విజృంభిస్తున్న వేళ

**25 సంవత్సరాల క్రితం జాతీయ రహదారిపై వేసిన పోలీస్ స్టేషన్ ప్రొటెక్షన్ హద్దులను నేడు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలతో తొలగించడంతో హర్షాతిరేకములు వ్యక్తం చేస్తున్న ప్రజలు**






**ములుగు ప్రతినిధి మార్చి 02** :ములుగు జిల్లాను మావోయిస్టు రహిత జిల్లాగా మార్చడంలో కీలక మైలురాయి 25 ఏళ్ల తర్వాత ములుగు ఎస్ పి డాక్టర్. శబరిష్. పి ఐపీఎస్ దేశాల మేరకు ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎన్ హెచ్ 163 జాతీయ ప్రధాన రహదారికి అడ్డుగా ఉన్న గేటును తొలగించి సామాన్య ప్రజలకు దారి సుగమము చేసిన ఏ ట నా ం ా ్ ా ా ం ా ం ం పోలీసులు,2001సంవత్సరములో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న అప్పటి గత రహదారి వెంబడి ప్రజల వాహనాల రాకపోకలు జరుగుతుండేవి, ఐదే రెక్కి చేసిన అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ రెండు ట్రాక్టర్లలో డైరెక్ట్ మైన్స్ అమర్చి ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కి ఎదురుగా పార్కింగ్ చేసి పోలీస్ స్టేషన్ ని పేల్చి వేసే ప్రయత్నం చేశారు, ఈ ఘటనలో ఒక సాధారణ పౌరుడు ఒక ఫారెస్ట్ అధికారితో పాటు పోలీసులు మరణించడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు ఏటూరునాగారం పోలీసులు ఈ లాంటి మావోయిస్టు దాడులు పునరావృతం కాకుండా, పోలీస్ స్టేషన్ భద్రత చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా నుండి వెళ్లే ఎన్ హెచ్ 163 ప్రధాన రహదారి మూసివేసి వాహనాల రాకపోకలు ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ ఎదురుగా నుండి ఏటూరు నాగారం వైపు మళ్లించడం జరుగుతుండేది.ఈ మధ్యకాలంలో జరిగిన వరుస పోలీస్ ఎదురుకాల్పులలో సిపిఐ మావోయిస్టు ముఖ్య నాయకులతో పాటు జెఎం డబ్బా పి. డివిజనల్ కమిటీకి చెందిన ఏటూరునాగారం – మహాదేవ పూర్ ఏరియా కమిటీ చెందిన దళం ఎల్లంటు – నర్సంపేట దళం పూర్తిగా తెలంగాణలో అంతరించుకపోయాయి. అంతేకాకుండా ములుగు పోలీస్ మావోయిస్టు కుటుంబ సభ్యుల కౌన్సిలింగ్ మావోయిస్టుల లొంగుబాటు కోసం ప్రత్యక కార్యక్రమాలు చేయడం వలన పెద్ద ఎత్తున సిపిఐ మావోయిస్టు సభ్యులు నాయకులు లొంగిపోవడం జరుగుతుంది. ములుగు జిల్లా పోలీస్ మావోయిస్టు కార్యకలాపాల కట్టడికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది.ములుగు జిల్లాలో సిపిఐ మావోయిస్టు పార్టీ కదలికలు పూర్తిగా అంతరించిపోయినందున సామాన్య ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని 25 ఏండ్ల తరువాత ఏటూరునాగారం పోలీసులు జాతీయ రహదారికి అడ్డుగా ఉన్న గేట్లు తెరచి ప్రజల వారి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పునఃప్రారంభించడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మఠంపల్లి లో ముస్లిం మండల కమిటీ ఎన్నిక



**మఠంపల్లి : మార్చి 2,** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం లో ఉన్నటువంటి మస్జిద్ జామియా మర్కస్ లో ఇవ్వాళ మండల ముస్లిం కమిటి ని ముస్లిం మత పెద్దలు గౌరవ సలహా దారులు మౌలానా అబ్దుల్ ఖాదీర్ సాహెబ్, మౌలానా అబ్దుల్ రహీం సాహెబ్ సమక్షంలో కొత్తగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ముస్లిం మత ఆచారాలు - సాంప్రదాయాల విషయంలో జరుగుతున్న పరిణామాలు వివాహం,విడాకులు,వారసత్వం - సాంప్రదాయాల మీద జరుగుతున్న పరిణా మాలపై చర్చించటానికి ఉన్నత స్థాయిలో ముఫ్తీ సాహెబ్ లు,లాయర్లు ఇస్లాం కౌన్సెలింగ్ సెంటర్ ను ప్రారంబించటం జరిగిందని తెలిపారు.ఈ ఇస్లాం కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా తమకు ఉన్న సమస్యలను తెలిపి న్యాయ సలహాలు పొందవచ్చని తెలిపారు.ఇట్టి విషయము లో మండలం పరిధి లో ఉన్న 20 మస్జిద్ ల కమిటి సభ్యులను పిలిచి వారిలో ఉన్న కొందరిని ఎన్నుకొని కొత్తగా కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కమిటి కి పెదవీడు గ్రామానికి చెందిన సయ్యద్ వహాబ్ను అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్ ను,షేక్ జానీ పాషాను ప్రధాన కార్యదర్శి గా, షేక్ జాఫర్ ను కార్యదర్శిగా, కోశాధికారి గా మౌలానా షకీల్ ని,అలాగే శేక్ జమీల్ ని కార్యదర్శి-2 గా,శేక్ అబ్దుల్ కరీంని కార్య వర్గ ఉపాధ్యక్షులు గా నియమించటమైనదని తెలిపారు.ఇట్టి సమావేశం లో కార్యవర్గ సభ్యులు,ముస్లిం మత పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## బెజ్జూరులో వైద్య ఆరోగ్య శిబిరం

### జిల్లా అటవీ శాఖ, సింగరేణి కంపెనీ లిమిటెడ్ వారి సహకారంతో




**బెజ్జూర్ :మార్చి 02,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని బెజ్జూర్ మండల కేంద్రంలో జిల్లా అటవీశాఖ తో పాటు సింగరేణి కంపెనీ లిమిటెడ్ ల ఆధ్వర్యంలో ఈ 04, మార్చి 2025నుండి,05మార్చి 2025తేదీల్లో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శిబిరానికి జనరల్ మెడిసిన్, కీళ్ల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు రానున్నట్లు, ఉచిత చికిత్సతో పాటు, మందులు కూడా అందించనున్నట్లు, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పెదమేడపల్లి యువత అదుర్స్

### -ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు



**విజయనగరం జిల్లా మెంటాడ:మార్చి 2 :** మానవసేవయే మాధవ సేవ అనే నినాదంతో పెదమేడపల్లి యువత అనేక సేవా కార్యక్రమాలలో సురుగ్గా పాల్గొనడం హర్షనీయమని ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు అన్నారు. ఆదివారం పెదమేడపల్లి రచ్చబండ వద్ద శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో సిరిపురం అశోక్, సిరిపురం కిషోర్ ఆధ్వర్యంలో సిరిపురం జగదీష్ పర్యవేక్షణలో ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రెడ్డి ఎర్నాయుడు మాట్లాడుతూ ఎటువంటి స్వచ్ఛంద సేవా సంస్థల అండదండలు లేకపోయినప్పటికీ వ్యక్తిగత సహాయంతో గ్రామంలో పేద ప్రజలకు వైద్యం ఆరోగ్యం పట్ల సిరిపురం కుటుంబం స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సాటి మనిషికి ఏ రూపంగా నైనా సహాయం చేస్తే అది పుణ్యమేనని అలా పెదమేడపల్లి యువత ముందుకు రావడం సంతోష పడతగ్గ విషయమని ఆయన అన్నారు. అనంతరం కంటి సమస్యలు గలిగిన అనేకమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నవారికి తగిన మందులు ఇచ్చారు. కంటి ఆపరేషన్ తప్పనివారికి శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత ఆపరేషన్ నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, యూత్ అండ్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార్ సీఈఓ కు జర్నలిస్టులు ఘన సన్మానం



**గార్ల: మార్చి 2,** గార్ల గిరిజన ఆశ్రమ, కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు, పెన్నులు అందించేందుకు గార్ల విచ్చేసిన కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ ను ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పిలుపుమేరకు విద్యార్థులకు చేయూతన అందిస్తున్న కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ను శాలువతో సన్మానించిన జిల్లా, మండల నాయకులు నీలం శ్రీనివాస్,రావూరి ప్రశాంత్, తాళ్లూరి కొండల్ రావు, మలోత్ శాంతి కుమార్, కున్నమల్ల కృష్ణకుమార్, తేజావత్ తరుణ్, జాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల స్వామి వారి నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న నల్లబోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ డివిజన్: మర్చి 02,** దామరచర్ల మండలంలో గణేష్ పహాడ్ గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి వారి నూతన ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన, గ్రామ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ. పాల్గొన్నారు. ఈ సందర్భం గా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు సిద్ధార్థ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ సీతారాముల స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యువకులు పెద్దఎత్తున స్వాగతం పలికి డిజె తో ఊరేగింపుగా బొడ్రాయి ప్రతిష్ట వద్దకు తీసుకెళ్ళి పూజలు చేయించారు.. ఇందులో భాగంగా మహిళలు, యువకులు, గ్రామ ప్రజలతో కలిసి సిద్ధార్థ డ్యాన్సులు చేసి కార్యకర్తల్లో నూతన ఉత్తేజం తెచ్చారు..ఈ కార్యక్రమంలో అంగోతు హాతీరాం నాయక్, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ,రమావత్ సైదు నాయక్, సైదా నాయక్, గౌరియా నాయక్, మేశ్య నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, చలపతి, వెంకట రెడ్డి, రఫీ భాయ్, శ్రీను నాయుడు, గౌరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఇంటర్మీడియెట్,పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండడంతో

# విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి,ఆందోళన

**ఒత్తిడిని జయిస్తే, విజయం మీదే**
**ఆందోళనను వీడి ప్రణాళిక ప్రకారం**
**ముందుకెళ్తేనే మంచి మార్కులు**
**ఆందోళనే అసలు పరీక్ష**
**మండల విద్యాధికారి ఎండి రహీమొద్దీన్**



**సంగారెడ్డి, కంగ్టి : మార్చి 02,** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని విద్యార్థిని - విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని మండల విద్యాధికారి ఎండి రహీమొద్దీన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న సమయంలో ఈ అయిదు అంశాలపైన దృష్టి పెట్టాలి. విజ యానికి అయిదు మెట్లు.అయిదు అడుగులు దాటితే విజయం ప్రతి ఒక్కరి సొంతం అవుతుంది అన్నారు.పట్టుదల లక్ష్యం అవసరం ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలి, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన,తనదై ఉండాలి.చదివింది చదవాలి ్సంది,మాత్రమే గుర్తుకు రావాలి.అర్థం కాని అంశాలను గురువులతో తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమ య్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా,తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలి.ఆలోచనలు నియంత్రణలో ఉంచాలి.విద్యార్థులు గతంలోని సంఘటనలను, బాధలను ఆలోచిస్తూ కూర్చుంటే మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తాను అభ్యాసన అభ్యాసాలు నిలకడగా ఉండకపోగా,భవిష్యత్ ను గుర్తు చేసుకుంటే రేపు ఏమౌతదో అనే ఆలోచన ఆందోళనలను పెంచుతుంది.ఇలా గతం ఒత్తిడిని, భవిష్యత్ ఆందోళనలను నిగుల్చుతుంది.పైగా కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, కళాశాలలో జరిగిన సంఘటన లు,స్నేహం, ప్రేమ లాంటి అంశాలు అవరోధాలుగా మారి పరీ క్షల సన్నద్ధతకు అడ్డుపడతాయి అని అన్నారు.తమకు తాము నియంత్రించుకుని ప్రతి విద్యార్థి తమ ఆలోచనలను వర్తమా నంలో ఉంచడానికి ప్రయత్నం చెయ్యాలని అన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ సమయం విద్యార్థులకి అత్యంత విలువైన సమయం.ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళిక బద్ధంగా తయారు చేసి చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలని అన్నారు.రాత్రి త్వరగా నిద్రపోయి బ్రహ్మ ముహూర్తంలో 04 గంటలకి సూర్యోదయానికి ముందు లేచి చదవడం ఉత్తమం అని అన్నారు.అభ్యసనా, ఆత్మవిశ్వాసం ముఖ్య ఆయుధం!

విద్యా ర్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే, అంత ఎక్కువ ఆత్మవి శ్వాసం పెరుగుతుంది.పాస్ మార్కుల కోసం అర్థం కాని కొత్త అంశాల జోలికి వెళ్లకూడదని అన్నారు. ఇదివరకు అభ్యసించి న ముఖ్యమైన అభ్యాసనలను చదివిన అంశాలు విషయాలనే పరీక్షల వరకు నిరంతర అభ్యసన కొనసాగించాలని అన్నారు.సెల్‌ఫోన్ తో దూరం.! నేటి కాలంలో అవసరానికి మించి వాడు తున్న పరికరం ఆన్ లైన్ మొబైల్ ఫోన్, ముఖ్యంగా విద్యార్థులకు సెల్‌ఫోన్ లేనిదే దినం గడవడం లేదు.ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా,చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని అన్నారు. మెదడుపై,కంటి చూపు పై,ప్రభావాన్ని చూపుతుందని అన్నారు.ప్రస్తుతం పరీక్షల వరకు ఆన్ లైన్ ఫోన్,పక్కన పెట్ట కపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డది వృధా అవుతుందని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు



**గార్ల:మార్చి 2,** :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల,గ్రామ స్థాయిలో నూతన కమిటీల నియామకం కోసం గార్ల మండలం జీవంచిపల్లి గ్రామం బొడ్రాయి సెంటర్ లో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు మాదిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ నియమించారు. శనివారం గార్ల మండలం జీవంచిపల్లి లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని నియమించారు ఈ సమావేశానికి ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరులకి నివాళులర్పించి ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తప్పకుండా అమలు అవుతుంది మన రాష్ట్రం కూడా సుముఖంగా ఉన్నట్లు చెప్పారు.ఉద్యమం చివరి దశ కి చేరుకుంది.కావున ప్రతి ఒక్క మాదిగ బిడ్డ నీ ఉద్యమంలో భాగమై రాబోవు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల్లో భాగం కావాలని అలాగే జనాభా దామాషా ప్రకారం మాదిగ కులంకు రావాల్సిన రిజర్వేషన్ 15% వాటా అనేది కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినామని చెప్పారు. మాదిగ యువత అంతా కూడా చదువుల బాటపట్టి ఉద్యోగ నోటిఫికేషన్లకు సన్నద్ధం కావాలని అలాగే రాజకీయ ఆర్థిక పరమైన విషయాల ఎదగాలని అని అన్నారు లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం జరుగుతుంది. అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమం తుది దశకు వచ్చింది అని అన్నారు.జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కావద్దని కేవలం చదువు ద్వారానే మనకు అందాల్సిన ఫలాలు సరిగ్గా అందుతాయన్నారు. గార్ల ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు తో పాటు ఉపాధ్యక్షుడుగా సిరిపంగి రంజిత్,ప్రధాన కార్యదర్శిగా వద్దేపల్లి మహేష్, అధికార ప్రతినిధి రంపే గిరివర్మ, ట్రెజరీగా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శి వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీకాంత్, ఆర్గనైజర్ దేశపాక సాయినాథ్ కోఆర్గనైజర్ గా తిప్పారపు నాగరాజు,ఏర్పుల విజయ్ గౌరవ సలహాదారులు గిన్నారపు సీతారాములు,జింక రవి,కత్తుల ప్రశాంత్,సలహాదారులు గా మెరుగు క్రాంతి, పెద్దపంగి హనుమంతరావు,తత్రి శ్రీకాంత్ ఈ సందర్భంగా గద్దపాటి నరసింహారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య,గార్ల బయ్యారం కన్వీనర్,జిల్లా నాయకులు గంటా శ్రీను, పోలేపాక ప్రవీణ్,జిల్లా మహిళా నాయకురాలు కత్తుల రేణుకా, రజియా,సావిత్రి, మంగలి స్వర్ణలత,చికూర్తి రవీందర్, పల్లేపంగు నాగరాజు తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు సంఘ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తా అన్నారు.

## ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా సేవలందిస్తున్న డాక్టర్ సుధీర్

### శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్ నియోజకవర్గం డాక్టర్ టిడిపి వైద్య వర్గ అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు



**కుప్పం : మార్చి 02 ,** : రామకుప్పం మండలం బల్ల గ్రామంలో శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్,అధినేత డా. సుధీర్ గారి ఆధర్వంలో మెడికల్ క్యాంప్ బల్ల హై స్కూల్ ప్రాంణంగంలో నిర్మావహించడం జరిగింది. మెడికల్ క్యాంప్ కి విశేష స్పందన కనబడింది.. సుమారు 300 మంది తమ తమ ఆర్యోగ్యాలను చెకప్ చేసుకోవడం జరిగింది.. ఎన్. టి. ఆర్ ఆరోగ్య శ్రీ ద్వర అనేక సేవాలందింస్తున్న డా. సుధీర్ గారు స్వయంగా పేషెంట్లకు ఓ. పి నిర్వహించారు. అదేవిధంగా శ్రీ ప్రియనర్సింగ్ హెూమ్ డాక్టర్ నియోజకవర్గ టీడీపీ వైద్య వర్గ అధ్యక్షులు డా. ప్రశాంత్ గారు గారు కూడా పాల్గొన్నారు, ఈ హెల్త్ క్యాంప్ లో వివిధ వైద్య నిపుణులు ఆర్తో, గైనిక్, జనరల్ మెడిసిన్,పిడియాట్రీస న్, పిజిషన్ డాక్టర్లతో అందరికి,బిపి, షుగర్, మరియు జనరల్ వైద్యం అందించడం తో పాటు అందరికీ ఉచితంగానే మందులు ఇవ్వడం జరిగింది. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ గారి చిత్ర పటానికి పూజ చేసి హెల్త్ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఎక్స్ సర్పంచ్, మరియు ఎక్స్ జడ్పీటీసీ మునస్వామి గారు, ఎక్స్ ఎంపీటీసీ నాగభూషణం గారు,మండల పార్టీ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ ఎర్రప్ప గారు, వీర్న మాల సర్పంచ్ గారు, సంగమిత్ర సుబ్రహ్మణ్యం గారు, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ గారు,బల్ల గ్రామంలోని వివిధ హెూదాలో ఉన్న టీడీపీ నాయకులు మునిరత్నం గారు, మూర్తి, ముం ాగేష్,నారాయణ,పెరిపయ్య, వెంకటేష్ ఏ కేసీఆర్, పెద్దకురబల పల్లి టీడీపీ నాయకులు, మండలంలోని వివిధ హెూదాలో ఉన్న టీడీపీ నాయకులు మరియు శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్,పిఆర్యో, స్టాఫ్ లు ,ల్యాబ్ టెక్నిషిన్స్, స్టాఫ్ నర్సులు,పాలరెవగడ్డ శ్రీ బాల ఆబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గట్టాలమ్మ తల్లి గ్రామ దేవతను దర్శించుకున్న జనసేన పార్టీ నాయకులు





**గరుగుబిల్లి మండలం: మార్చి 2,** : పార్వతీపురం మన్యం జిల్లా,కురుపాం నియోజ కవర్గం,గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గట్టాలమ్మ తల్లి గ్రామదేవతా పునః ప్రతిష్ఠా మహెూత్సవానికి గరుగుబిల్లి మండల అధ్యక్షులు బోను శివ కుమార్ ఆహ్వానము మేరకు జనసేన కురుపాం నియోజక వర్గం ఇన్చార్జి కడ్రక మల్లేశ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బాబు పాలూరు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అక్కేన మధు, ఎక్స్ ఎంపీపీ మత్రాపు పురుసోత్తం నాయుడు, జనసేన ఉపాధ్యక్షులు అక్కిన శంకరరావు, జనసేన జిల్లా కార్యదర్శి గౌరీశంకర్ , కురుపాం జనసేన మండల నాయకులు వంశీ, గరుగుబిల్లి జనసేన మండల నాయకులు మత్రపు రవి, కేత రెడ్డి అశోక్, పత్తి గోల ధర్మారావు, వెంకట నాయుడు, చంద్రశేఖర్, రావుపల్లి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య వృత్తిలో బొబ్బిలి ప్రాంతానికి ఉత్తమ సేవలను అందిస్తున్న డాక్టర్ రామ్ నరేష్, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులుతో కలిసి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## మాజీ స్పీకర్ దుదిళ్ళ శ్రీపాద రావుకి ఘనంగా నివాళి



**ఓదెల : మార్చి 2** :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు రైల్వేగేట్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్లా శ్రీపాద రావు 88వ జయంతి సందర్భ ంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు. వారు మాట్లాడుతూ..తాను బ్రతికి ఉన్నన్ని రోజులు పేద ప్రజల కొరకు ఎంతగానో కృషి చేశా రు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టంసుఖాలలో పలుపంచుకుంటూ, ప్రజాసేవలలోనే మరణించాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో గట్టు సమ్మయ్య, పల్లపు కొమురయ్య , కర్క మోహన్ రెడ్డి,ఆసరి వెంకటేష్, అమ్ముల శంకర్, మేరా శంకరయ్య, గుండేటి సాగర్,గడ్డం రత్నం,బండి ఐలయ్య,పెండెం శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా భట్రాజు ఆత్మీయ సమ్మేళనం
## సమ్మేళనానికి తరలివచ్చిన బంధుగణం



**:-తొర్రూరు :** జీవిత ప్రయాణంలో నిత్యం బిజీగా గడిపే వారంతా ఒక్కచోట పోగయ్యారు. వృత్తి జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి బంధువులతో ఆనందంగా గడిపారు.
ఆత్మీయ సమ్మేళనం ద్వారా అనుబంధాలను, బంధుత్వాలను పటిష్టం చేసుకున్నారు. ఆరు తరాల బందు గణమంతా తరలిరాగా కొత్త తరానికి పాత తరాన్ని పరిచయం చేశారు. ఈ అనుబంధాల కలయికకు తొర్రూరు లో నిర్వహించిన భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం వేదికైంది.
పట్టణంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆరు తరాలకు చెందిన 141 కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. తొర్రూరు , గుర్తూరు, వెలికట్ట గ్రామాలకు చెందిన భట్రాజు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మండలంలోని భట్రాజు కుల బంధు గణమంతా ఒక్కచోటికి చేరి ప్రేమ, ఆప్యాయతలను కలబోసుకున్నారు.
ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతకు దోహదపడతాయని, కులంలో ఎదిగిన వారు సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు లు కోరారు. పూర్వం రాజుల కాలంలో కవీశ్వరులుగా, మేధో సంపన్నులుగా భట్రాజులు పేరుగాంచారని కొనియాడారు. ఐక్యతతోనే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కుల ప్రముఖులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, కళాధర్ రాజు, కృపాకర్ రాజు, భాస్కర్ రాజు, నారాయణ రాజు, దయాకర్ రాజు, విశ్వధర్ రాజు, అశోక్ రాజు, సత్యాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాదెం వీరయ్య కు ఎంఎల్ఏ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి...
## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తూము వీరరాఘవులు



**: భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదేంవీరయ్యకి ఎమ్మెల్యే కోట కింద ఎమ్మెల్సీగా పదవి ఇవ్వాలని నికార్సైన కార్యకర్తగా వీర విధేయుడిగా కాంగ్రెస్ పార్టీలో సిన్సియారిటీగా ప్రలోభాలకు లొంగక ండా కష్టకాలంలో పార్టీని లో ఉండి కార్యక ర్తలకు అండగా నిలిచినటు వంటి పొదేం వీరయ్యకి సముచితమైన స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తూము వీరరాఘవులు అన్నారు. ఆపద కాల ంలో పార్టీని వెన్నంటే ఉండి కార్యకర్తలకు భరోసా కల్పించి పార్టీని కాపాడిన వ్యక్తి చివరి క్షణంలో కార్పొరేషన్ పదవి ఇచ్చిన పార్టీ కార్యకర్తలలో నాయకులలో సీనియర్ నాయకులైన వీరయ్య గకి సరైన న్యాయం జరగలేదని ఉన్నమాట వాస్తవం దీనిపై అధిష్టానం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గం పునర్ ఆలోచించి నికార్సైన నాయకుడికి సరైన గౌరవం కల్పించాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా విజ్ఞప్తి చేస్తున్నారు

## శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



**:-తొర్రూరు :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫె షనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని,
ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫోటో జర్నలిస్ట్ కు రూ.10వేల ఆర్థికసహాయం అందజేసిన

**కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్**

**నమస్తేతెలంగాణ దినపత్రిక ఫోటోజర్నలిస్ట్ రఘు ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. రెండు చేతులకు గాయాలు కావడంతో, సిమెంట్ పట్టీలు వేసారు.ప్రస్తుతం ఆయన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు**



**:-మహబూబాబాద్ :** మహబూబాబాద్ లోని రఘు ఇంటికి వెళ్ళి తనవంతు ఆర్థికసహాయంగా కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ రూ.10వేల చెక్ ను అందజేసారు.జర్నలిస్ట్ లకు ఇలాంటి సందర్భాల్లో దైర్యం ఉండేలా ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. తమ సంస్థ తరుపున జర్నలిస్ట్ లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే దిశగా తాము ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఆపద సమయంలో జర్నలిస్ట్ లకు ఆర్థిక చేయూతనందిస్తూ, మానసికంగా దైర్యం చెబుతున్న కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఈ.సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ.కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, సీనియర్ జర్నలిస్ట్ లు గాడిపల్లి యాదగిరి, గాడిపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, కరుణాకర్, వెంకట్.తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు





**తేదీ, మార్చి 02, 2025, నిర్మల్ :** పట్టణంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణలో పాల్గొనబోవు అధికారులు అందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అయా అధికారులంతా తమ తమ విధుల పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకై నియమించిన చీఫ్ సూపర్ ఇండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర అధికారుల వివరాలను తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగు తున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు సింగరేణి పాఠశాలను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి సి బి యస్ ఈ సిలబస్ అమలు చేయాలి

**కొత్త డైరెక్టర్ ఎల్ వి సూర్యనారాయణ కు వినతి పత్రాన్ని అందించిన**
**ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



**మణుగూరు :** ప్రతి ఏటా సమష్టి కృషితో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తూ మణుగూరు ఏరియా ను అద్భుతమైన ప్రగతి పథంలో నడుపుతున్న కార్మిక వర్గ పిల్లల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి పాఠశాలనుమొదటి విడత పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి 2025బి26 విద్యా సంవత్సరంకు గాను సి. బి యస్ ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని కోరుతూ కొత్తడైరెక్టర్ గా పదవి భాధ్యతలు చేపట్టిన ఎల్. వి సూర్యనారాయణ (ఆపరేషన్) కు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.వేంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందించారు. ఆదివారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి మిఠాయి ద్వారా శుభాకాంక్షలు అందించారు. అనంతరం ఏరియా నందు పలు ప్రయోజనాల అంశాల కల్పన పై వినతి పత్రాన్ని అందించారు.. ఏజెన్సీ ప్రాంతం పబ్లిక్ పరీక్షలు జంబ్లింగ్ విధానంలో నడుస్తున్నప్పటికీ స్థానిక కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సింగరేణి పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అత్యంత అద్భుతమైన కనబరుస్తున్న అంశాన్ని యాజమాన్యం పరిశీలన చేయాలని కోరారు. మణుగూరు పక్కనే ఉన్న బొగ్గు ఆధారిత పరిశ్రమల పాఠశాలలో సి బి యస్ ఈ సిలబస్ లు నడుస్తున్నాయని తెలిపారు..24 గంటల పాటు నీటి నిల్వలు చేయడానికి సరిపడా గ్యాలెన్స్ లేవని నీటి సరఫరా లో తరుచు వచ్చే అంతరాయల వల్ల కార్మిక వాడల్లో నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి నిల్వల పరిమాణం పెంచాలని తెలిపారు. 144 బ్యాచ్ కు చెందిన 5 గురు ట్రైనీ ఆపరేటర్ లు దురదృష్టవశాత్తు ఫైనల్ టెస్ట్ లో అనర్హులుగా గుర్తించబడ్డారని వారికి మార్చి 15 లోపు ప్రతిభ పరీక్ష కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి బి జి కె యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీర భద్రం,నాయకులు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస రావు మురళీ కృష్ణ, ఇమ్రాన్, కళ్యాణ్, సుధాకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన న్యూవే ఫౌండేషన్ శ్రీ సత్య కంటి హాస్పిటల్, జీవనజ్యోతి నేచర్ క్యూర్ హాస్పిటల్

**:-మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా, మండలం పర్వతగిరి, సోమ్లా తండా గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపుకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మానుకోట జిల్లా కేంద్రంకు చెందిన న్యూవే ఫౌండేషన్, శ్రీసత్య లయన్స్ కంటి దవాఖాన, జీవనజ్యోతి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపుకు విశేష స్పందన లభించింది. వృద్ధులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలు తెలుపుకున్నారు.న్యూవే ఫౌండేషన్ చైర్మన్, శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు వ్యవస్థాపకులు, బేరా సోసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం పర్వతగిరి సోమ్లా తండా గ్రామం నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలనుంచి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఎండి జనరల్, బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు చేసి, మందుల పంపిణీ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్, జీవనజ్యోతి హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం, పర్వతగిరి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమ్లా తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్




మాట్లాడుతూ ఈ శిబిరం పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి ఫీజు లేకుండా మన ఇంటి దగ్గరికి వచ్చి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్, జీవనజ్యోతి హాస్పిటల్, బిగ్ టీవీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు. మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు, మరియు అవగాహన కల్పిస్తున్న శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ లకు ప్రతేక ధన్యవాదములు. డాక్టర్ కరుణాకర్ లునావతు బీ.ఎ.ఎం.ఎస్ ఎండీ సీనియర్ ఆయుర్వేద వైద్యుడు మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం పర్వతగిరి సోమ్లా తండా నందు మెగా ఉచిత క్యాంపు నందు పంచకర్మ స్పెషలిస్ట్ జీవనజ్యోతి నేచర్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ ప్రమోద్ రెడ్డి హాస్పిటల్ పక్కన, నెహ్రూ సెంటర్, మహబూబాబాద్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 150 మందికి మోకాళ్ళ నొప్పులు, కీళ్లవాతం, ఆర్థరైటిస్, రుమటాడ్ ఆర్థరైటిస్, పక్షవాతం, నరాల బలహీనత, స్పాండిలైటిస్, సర్వైకల్ స్పాండిలైటిస్, లూంబార్స్ స్పాండిలైటిస్, పైల్స్, ఫిస్టులా, ఫిషర్ దీర్ఘకాలిక చర్మ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో న్యూవే ఫౌండేషన్ చైర్మన్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు వ్యవస్థాపకులు, భేరా సొసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, జీవనజ్యోతి హాస్పిటల్ లునావత్ కరుణాకర్, డాక్టర్ బోడ కిషోర్, బిగ్ టీవీ ప్రతినిధులు యశ్వంత్, వీరేందర్, సోమ్లా తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, అంగోత్ అఖిల్, రాజేష్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు ఎర్రోజు అశోక్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ జాటోత్ రాజశేఖర్, జీఎన్ఎమ్ వాంకుడోత్ వెన్నెల, దివ్య, సానియా, ఏఎన్ఎమ్ సరిత, పి. పూజ, ఆశ వర్కర్స్ కైలా, రమాదేవి, అర్చన, రామ, జీవనజ్యోతి హాస్పిటల్ సిబ్బంది, పి ఆర్ ఓ, పర్వతగిరి, సోమ్లా తండా గ్రామప్రజలు, యువకులు, తదితరులు ఉన్నారు.

## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి 10,100/ రూపాయలు విరాళం

గ్రామ కురవ సంఘం ఉపాధ్యక్షులు జెట్ట శివరాములు దేవాలయానికి విరాళం



**షాద్ నగర్ మార్చ్02:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మా ణానికి శనివారం నా గ్రామానికి చెందిన జెట్ట నారాయణ కుమారుడు జెట్ట శివరా ములు గ్రామ కురవ సంఘం ఉపాధ్యక్షులు తమ వంతు రూ 10,100 /-పది వెయ్యిల ఒక వంద రూపాయలు విరాళం ప్రకటిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయ కులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొని యాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జెట్ట హరీష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్



**షాద్ నగర్ మార్చ్02:** నందిగామ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జెట్ట హరీష్ కు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యేను కలుసుకున్న జెట్ట హరీష్ కు శాలువాతో సన్మానించారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే శంకర్ హరీష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన డాక్టర్ వివేక్

**పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్**
**శ్రీ లక్ష్మి నరసింహ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు**



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, గుండెపుడి గ్రామం.డాక్టర్ వివేక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకెక్కిన వీరుడు. తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయం. కానీ తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు, కురవి మండల కోఆర్డినేటర్ శివవర్మ నాయక్, సోమన్న,రవి,శంకర్ ,గ్రామ ఇన్చార్జి ప్రవీణ్,పాపిరెడ్డి,కోట వెంకటరెడ్డి మల్లారెడ్డి బాబు పులుసు మల్లేశం గ్రామస్తులు మిగతా నాయకులు పాల్గొన్నారు

# బీసీల హక్కుల కోసం పోరాడిన మల్లన్న పై కాంగ్రెస్ కక్షసాధింపు బీసీ సేన తీవ్ర ఖండన

**రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఖండన**



**షాద్ నగర్ మార్చ్02:**బీసీల హక్కుల కోసం ధైర్యంగా గళమెత్తిన తిన్మార్ మల్లన్న గారిని కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు ప్రకటించారు.బీసీల హక్కుల కోసం, తెలంగాణలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని మల్లన్న డిమాండ్ చేశారు. అయితే, బీసీల ఆత్మగౌరవం, రాజకీయ భవిష్యత్తు గురించి ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీకి గుబులు పుట్టించింది. కాంగ్రెస్ నేతలు బీసీల ఎదుగుదల చూసి భయపడుతున్నారు. అందుకే మల్లన్న పై కక్షసాధింపు చర్యలు తీసుకున్నారు.ఇది స్పష్టంగా నిరూపిస్తుంది బీసీల వాదన ఎత్తినప్పుడే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది! బీసీలు అధిక జనాభా ఉన్నా, వారికీ సరైన ప్రాతినిధ్యం లేకుండా కుట్రలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా లేని నేతలను అణచివేయడానికే ఈ నిర్ణయం తీసుకుంది. ఇది తొలగింపు కాదు, ఇది ప్రజాస్వామ్యంపై దాడి! ఎవరైనా పార్టీ లోపాలను ఎత్తిచూపితే, అక్కడి కుట్రలను బయటపెడితే, వారిని తొలగించడం కాంగ్రెస్ పార్టీ స్ట్రాటజీ. తెలంగాణ ప్రజలు దగా చేయనివారు, నిజాయితీకి మద్దతుగా నిలుస్తారు. కాంగ్రెస్ గమనించాలి బీసీలు భయపడే రోజులు పోయాయి! బీసీల హక్కుల కోసం ఎవరు పోరాడినా వారిపై కుట్రలు, అణచివేతలు జరుగుతూనే ఉన్నాయి. కానీ తెలంగాణ బీసీ సమాజం మౌనం వహించదు! న్యాయం కోసం పోరాడిన మల్లన్న కి పూర్తి మద్దతుగా నిలుస్తామని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ స్పష్టం చేశారు.తెలంగాణ బీసీల భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ నిర్ణయించలేరు. తెలంగాణలో బీసీల రాజకీయం నిలబెట్టేందుకు మా పోరాటం మరింత ఉధృతం చేస్తాం! బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదు!.


# మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో

**పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మరియు ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో**
**స్థానిక బస్టాండ్లో ప్రయాణికులకు5 ఫ్యాన్స్ ని మరియు,ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలను**



**:-పాలకుర్తి :**జనగాం జిల్లా.పా లకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మరియు ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లో ప్రయాణికులకు 5 ఫ్యాన్స్ ని మరియు,ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలను బహుకరి ంచారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్లో రద్దీ ఎక్కువగా ఉన్నందున బస్టాండ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు చైన్స్ స్నాచింగ్,, మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా ఉండడానికి పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై లింగారెడ్డి ప్రోత్సలంతో గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల పుల్లయ్య మూడు సిసి కెమెరాలు అందించి నందున సీసీ కెమెరాలు ఎస్ఐ లింగారెడ్డి స్థానిక బస్టాండ్ లో అమర్చినారు.

# ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎర్రబెల్లికే ఇవ్వాలి



**:-తొర్రూరు :**రాష్ట్రంలో పదవీ కాలం పూర్తి అవుతున్న నాలుగు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు దక్కే రెండు స్థానాల్లో పార్టీ తరఫున సీనియర్ నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఒక స్థానంలో అవకాశం ఇవ్వాలని ప్రముఖ సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి కోరారు.
రాజకీయాల్లో సొసైటీ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, విప్ గా, ఎంపీగా, మంత్రిగా అపారమైన అనుభవం ఉండడమే కాకుండా కింగ్ మేకర్ గా రాజకీయ చతురతతో చక్రం తిప్పి, సమయస్ఫూర్తితో చాకచక్యంగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను పెద్ద పెద్ద నాయకులుగా తయారు చేసి, వారికి పార్టీ పరమైన, రాజ్యాంగ పరమైన ఎన్నో ఉన్నత పదవులను ఇప్పించిన మహా నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశాన్ని కల్పిస్తే, సునాయాసంగా గెలిచి చూపించగలడని దొనికెన అన్నారు.ఎమ్మెల్యేల ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అవలంభిస్తున్న పథకానికి సరైన నాయకుడు ఎర్రబెల్లి దయన్నేనని, అవసరమైతే రాజకీయంగా ఏమైనా చేసి గెలిచి చూపించే దమ్మున్న నాయకుడు ఎర్రబెల్లి దయన్నని దొనికెన అన్నారు.శాసనసభలో బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ దక్కుతుండగా, దయన్నకు అవకాశం ఇస్తే బీఆర్ఎస్ మరొక ఎమ్మెల్సీ సీటును కూడా పొందవచ్చునని దొనికెన అభిప్రాయపడ్డారు.

# మక్తల్ ఎమ్మెల్యే వ్యవహార శైలి పైన విరుచుకుపడ్డ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

**2/3/2025/ నారాయణపేట జిల్లా నర్వ మండలం :** మక్తల్ శాసన సభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి యొక్క నిరంకుశ వైఖరికి నిరసనగా నర్వ మండలకేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా దగ్గర ధర్నా నిర్వహించి %మీరూ% గారి మీద వచ్చిన అవినీతి కథనానికి మా బీజేపీ పార్టీ కార్యకర్తలకి ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ శ్రీ బాబాసాహెబ్ అంబెద్కర్ గారికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం పాత్రికేయ మిత్రుల సమావేశంలో మాట్లాడిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డ్ గారు మరియు బీజేపీ నాయకులు.
గత 20 రోజులుగా మక్తల్ శాసన సభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారి సంవత్సర కాలంపైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విసుగు చెంది ఎమ్యేల్యే గారి పాలన మీద నాలుగు పేజీల కథనం రాసి సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేసినారు.ఇట్టి విషయాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ప్రింట్ మీడియా ద్వారా 15 రోజుల క్రితమే సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన విషయం జగమెరిగిన సత్యం కాదంటారా ఎమ్యేల్యే గారు.ఎమ్మెల్యే గారికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉంటే మీ యొక్క అవినీతిని బయటపెట్టిన మీ సొంత పార్టీ కార్య కర్తలని వదిలేసి,



మీ వ్యవహారాన్ని బహిర్గతం చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళని అడగకుండా ఇన్ని రోజుల వరకు ఎందుకు పట్టించుకోలేదు.సోషల్ మీడియాలో వచ్చిన పేపర్లని మా బీజేపీ కార్యకర్త రెండురోజులక్రితం గ్రూప్ లో పెట్టిండు అని మీ యొక్క మ్మెల్యే పవర్ని ఉపయోగించి నర్వ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కేసులు పెట్టించే నీచ సంస్కృతికి తెర తీసావు.
ఇలాగె మీయొక్క సంస్కృతి కొనసాగిస్తే ఊరుకునేది లేదని, తగిన గుణపాఠం చెబుతామని ఈసందర్భముగా హెచ్చరించిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు.మీ ఎన్నికలముందు మీరు ఇచ్చిన గ్యారంటీలను, హామీలను తుంగలో తొక్కి, ప్రతిపక్షమే లేకుండా చేస్తా అని, నన్నెవరూ ఏమీ చేయరని విర్రవీగుతున్న మీకు మక్తల్ నియోజక వర్గ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి ఎదురు చూస్తున్నారని గుర్తు చేస్తూ, బీజేపీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మనకు శ్రీమతి డీకే.అరుణమ్మ అక్క మరియు బీజేపీ అధిష్టానం అండదండలున్నంత వరకు ఇట్లాంటి ఎమ్యేల్యేల పప్పులుడకవని ధైర్యం చెప్పిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బ్లంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు.ఇట్టి కార్యక్రమం లో నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు టి అజిత్ సింహ రెడ్డి,ఆత్మకూరు మండలాధ్యక్షుడు అశోక్ భూపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవికుమార్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆంజనేయులు ముదిరాజ్, అప్పంపల్లి మాజీ సర్పంచ్ సంజన్నగారి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి లక్ష్మీకాంత్,విజయ్ రామ్, రాంపురం శ్రీనివాస్ రెడ్డి,యాది రెడ్డి, సతీష్,కురుమూర్తి, రాజేష్, భూత్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం మార్చి 2న రాష్ట్ర వేడుకగా నిర్వహించింది



**తేదీ, మార్చి 02, 2025 నిర్మల్:** పట్టణంలోనే ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ ఓ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీపాద రావు సర్పంచ్గా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానంలో ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్గా సేవలందించారని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు.ఈ సందర్భంగా, శ్రీపాద రావు గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శివరాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ అన్న పిలుపుమేరకు జూనియర్ కళాశాల నిర్మాణానికి 40 వేలు విరాళం

**అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మోత్కులగూడ గ్రామ జెట్ట మహేందర్**
**అపర భగీరథుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న జెట్ట మహేందర్**
**పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది ఈ కళాశాల నిర్మాణం**



**,మార్చ్ 02:రంగారెడ్డి జిల్లా :**షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి సంకల్పంతో ముందుకు పోతున్న ఎమ్మెల్యే శంకర్ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ యువ నాయకులు మోత్కుల గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ జెట్ట మహేందర్ ఈ కళా శాల నిర్మాణంలో అందరిని భాగస్వా మ్యం చేయాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే శంకరన్న ముందుకుపోవడం అభినం దనీయం ఎమ్మెల్యే శంకరన్న పిలుపుమేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి తన వంతు సహకారంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మోత్కుల గూడ గ్రామానికి చెందిన జెట్ట మహేందర్ రూ. 40 వేల రూపాయలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న చేతుల మీదుగా అందజేయడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ కళాశాల నిర్మాణానికి ఇంత పెద్ద మహాకార్యానికి అందరి సహాయ సహకారాలతో నిర్మిస్తున్న వీర్లపల్లి శంకర్ అన్న జూనియర్ కళాశాల చరిత్రలో నిలిచిపోతారని. ఆయనకు నియోజకవర్గంలోని పేద పిల్లల చదువుకై అహర్నిశలు కృషి చేస్తూ వారికి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అందివ్వడం కూడా ఒక గొప్ప విషయమని అన్నారు.

# ధైద వెంకటయ్య దశదినకర్మకు హాజరైన అంబటి మహేందర్ రెడ్డి చిలువేరు సమ్మయ్య గౌడ్

**50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేత**



**-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామ క్రాస్ రోడ్డు వద్ద ధైద వెంకటయ్య దశదినకర్మకు హాజరైన డిసిసి ఉపాధ్యక్షులు అంబడి మహే ందర్ రెడ్డి కాంగ్రెస్ మండల నాయ కులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ధైద వెంకటయ్య చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరు కుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,చీకటి కిరణ్, కళాధర్,ప్రశాంత్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్, నర్ర అశోక్, వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య,ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండా శ్రీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్ట మహేందర్40,000/- రూపాయల విరాళం

**మోత్కుల గూడ శ్రీ వినాయక, ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు విరాళం**
**తన అభిమాన నాయకుడుఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా విరాళం నగదు అందజేత**



**షాద్ నగర్ మార్చ్02:** మోత్కుల గూడ గ్రామ అభివృద్ధి కార్యక్ర మాలలో, దేవాలయాల పునర్నిర్మాణాల కార్యక్రమాల్లో యువత ముందుకు వచ్చి పాల్గొని విరాళాలు ఇవ్వడం చాలా సంతో షంగా ఉందంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో మార్చి 04 తేదీ నుండి 06 తేదీ వరకు జరగనున్న శ్రీ వినాయక స్వామి ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట మహేందర్ 40,000/- రూపాయల విరాళాన్ని తన అభిమాన నాయకుడైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారు విరాళం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు యువ కాంగ్రెస్ నాయకుడు జెట్ట మహేందర్ కు ఉండాలని, ఆయన కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలని, భగవంతుని ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# మోత్కులగూడలో శ్రీ వినాయక ఆంజనేయస్వామివిగ్రహ, మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ని ఆహ్వానించిన మోత్కులగూడ గ్రామస్తులు**
**విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**
**మూడు రోజులపాటు ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్న మోత్కుల గూడ గ్రామస్తులు**
**ఆలయ నిర్మాణ పనులకు ఇప్పటికే నాలుగు లక్షల రూపాయల విరాళం ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**షాద్ నగర్ మార్చ్:02రంగారెడ్డి జిల్లా :**నందిగామ మండలం,మోత్కులగూడ గ్రామంలో పునర్నిర్మాణాన్ని చేపట్టిన శ్రీ వినాయక ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం మార్చి 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగనుంది. విగ్రహాల మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి మోత్కుల గూడా గ్రామస్తులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని ఆహ్వానించగా, ప్రతిష్టాపన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విడుదల చేశారు. ఇప్పటికే దేవాలయ పునర్ నిర్మాణానికి సంబంధించి దేవాలయ గోపుర నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తన సొంత ఖర్చులతో దేవాలయ గోపుర నిర్మాణానికి 4 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం వల్ల లేదా పునర్నిర్మానం వలన వ్యక్తుల మధ్యన ఐక్యత కలుగుతుందని, తద్వారా సమాజంలో ఎన్నో మంచి పనులు రూపు దాల్చుకొని విజయవంతం అవుతాయని, భక్తి వలన జీవితం మీద శ్రద్ధ పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహులు,రమేష్,శివకుమార్, నగేష్,మహేష్, నరేష్, శీను, మల్లయ్య, యాదయ్య మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గా వధువరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**:-మోత్కూర్ :**సూర్యాపేట జిల్లా మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగల సత్యనారాయణ కుమారుడి వివాహం తుర్క యంజాల్ లోని పరిణయ గార్డెన్ లో జరుగగా వివాహ వేడుకకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో పాటు అడ్డగూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్ వల్లంభట్ల రవీందర్ రాష్ట్ర నాయకులు రాచకొండ సతీష్ గౌడ్ మాజీ ఎంపీటీసీలు పెండ్యాల భారతమ్మ పాండు, బొమ్మ గాని అంజమ్మ లక్ష్మయ్య, కప్పల రాజేష్ , మండల యూత్ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, కూటికంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యర్ బ్యాట్‌పై రాక్షసుడి పేరు..
## ఇది అస్సలు ఊహించలేదు గురూ



టీమిండియా స్టైలిష్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అవకాశం వచ్చిన ప్రతిసారి అతడు అదరగొడుతున్నాడు. న్యూజిలాండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌లోనూ కఠిన దశలో క్రీజులోకి అడుగుపెట్టిన అయ్యర్.. ధనాధన్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. హాఫ్ సెంచరీతో టీమ్‌ను కష్టాల కడలిలో నుంచి బయటపడేశాడు. హాఫ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాట్ పైకి లేపి సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే దాని మీద ఓ రాక్షసుడి పేరు ఉండటంతో డిస్కషన్స్ మొదలయ్యాయి. మరి.. శ్రేయస్ అయ్యర్ బ్యాట్‌పై ఎవరి పేరు ఉందో ఇప్పుడు చూద్దాం..ఆ పేరు ఎవరిది..అయ్యర్ బ్యాట్ మీద ఉన్న ఆ పేరు మరెవరిదో కాదు.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మదే కావడం విశేషం. శ్రేయస్ బ్యాట్ హ్యాండిల్‌కు కింద స్పాన్సర్ కంపెనీ పేరు ఉంది. దాని పక్కన 'హిట్‌మ్యాన్' అని రాసి ఉంది. ఆరెంజ్ కలర్‌లో ఉన్న ఈ పేరు ఒక్కసారిగా కెమెరాల కంటికి చిక్కడంతో వైరల్ అవుతోంది.

బౌలర్ ఎవరు? పిచ్ ఎలా ఉంది? కండీషన్స్ ఏంటి? అనేది పట్టించుకోకుండా బౌండరీలు, సిక్సులతో ఊచకోత కోస్తాడు కాబట్టి రోహిత్‌ను అభిమానులు ముద్దుగా హిట్‌మ్యాన్ అని పిలుస్తుంటారు. ఇప్పుడే అదే పేరును తన బ్యాట్ మీద ప్రదర్శించడం ద్వారా సారథి, అతడి బ్యాటింగ్ అంటే తనకు ఎంత ఇష్టమో అయ్యర్ చూపించాడు. హిట్‌మ్యాన్ కోసం తాను ఎప్పుడైనా, ఏం చేయడానికైనా సిద్ధమని చెప్పకనే చెప్పాడు స్టైలిష్ బ్యాటర్.

# శ్రేయస్ హాఫ్ సెంచరీ.. కోలుకున్న టీమిండియా..!



మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అర్ధశతకంతో ఆదుకోవడంతో టీమిండియా కోలుకుంది. 30 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన టీమిండియాను అక్షర్ పటేల్ (42)తో కలిసి శ్రేయస్ ఆదుకున్నాడు. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో టీమిండియా కోలుకుంది. అర్ధ శతకం వైపు దూసుకెళ్తున్న అక్షర్‌ను రచిన్ రవీంద్ర అవుట్ చేశాడు. దీంతో టీమిండియా ప్రస్తుతం 35 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. శ్రేయస్ (67 బ్యాటింగ్)తో పాటు కేఎల్ రాహుల్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ భాగంగా జరుగుతున్న చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా ఆరంభంలో తడబడింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో స్వల్ప స్కోరుకే టాపార్డర్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు చేరుకున్నారు. దుబాయ్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకోవడంతో టీమిండియా బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ స్వింగ్‌కు అనుకూలిస్తుండడంతో కివీస్ బౌలర్లు చెలరేగారు. శుభ్‌మన్ గిల్ (2), రోహిత్ శర్మ (15), విరాట్ కోహ్లీ (11) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. దీంతో టీమిండియా 30 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఆ క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్, శ్రేయస్ అయ్యర్ ఆదుకున్నారు. కివీస్ బౌలర్లలో హెన్రీ రెండు వికెట్లు, జేమీసన్ ఒక వికెట్ పడగొట్టారు. గ్రూప్-ఏలో భాగంగా జరుగుతున్న ఈ చివరి లీగ్ మ్యాచ్ సెమీస్‌లో ఏయే జట్లు తలపడబోతున్నాయే తేల్చేస్తుంది. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు సెమీస్‌లో ఆస్ట్రేలియాతో ఆడుతుంది. ఓడిన జట్టు దక్షిణాఫ్రికాతో సెమీస్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-ఏ నుంచి బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లు, గ్రూప్-బి నుంచి అఫ్గానిస్తాన్.

# కోహ్లీ క్యాచ్.. అనుష్క షాక్..
# వదినమ్మను బాధపెట్టారు కదరా



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సతీమణి అనుష్క శర్మ అప్పుడప్పుడూ క్రికెట్ గ్రౌండ్స్‌లో సందడి చేస్తుంటుంది. టీమిండియా ఆడే ముఖ్యమైన మ్యాచులకు హాజరవుతూ విరాట్‌ను ఆమె ఎంకరేజ్ చేయడం చూస్తూనే ఉంటాం. ఈ మధ్య మ్యాచులకు రావడం తగ్గించిన అనుష్క.. ఎప్పుడో ఓసారి గానీ స్టేడియాలకు రావడం లేదు. అలాంటిది చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత్-న్యూజిలాండ్ మ్యాచ్ కోసం దుబాయ్‌లో ఆమె వాలిపోయింది. భర్తను ఎంకరేజ్ చేస్తూ ఆమె స్టేడియంలో సందడి చేసింది. కానీ ఒక్క క్యాచ్‌తో ఆమె ముఖం వాడిపోయింది. అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం..బాధ తట్టుకోలేక..కివీస్‌తో మ్యాచ్‌లో కోహ్లీ బ్యాటింగ్‌కు దిగగానే స్టేడియం దద్దరిల్లింది. విరాట్.. విరాట్ అంటూ అభిమానులు ఈలలు, కేకలతో గోలగోల చేశారు. స్టాండ్స్‌లో ఉన్న అనుష్క కూడా భర్తను ఎంకరేజ్ చేస్తూ కనిపించింది. అతడు వచ్చీ రాగానే రెండు ఫోర్లు కొట్టడంతో ఆమెలో జోష్ మరింత పెరిగింది. అయితే మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో కోహ్లీ ఆఫ్ సైడ్ కొట్టిన బంతిని ఫీల్డర్ గ్లెన్ ఫిలిప్స్ అద్భుతంగా ఒడిసిపట్టుకోవడంతో అనుష్క డల్ అయిపోయింది. బౌండరీ ఖాయం అనుకున్న బంతిని అతడు పక్షిలా ఎగిరి పట్టుకోవడంతో ఇలా జరిగిందేంటి అంటూ తల మీద చేతులు పెట్టుకుంది అనుష్క. గ్రౌండ్‌లో కోహ్లీ, స్టాండ్స్‌లో ఉన్న అనుష్క ఇద్దరూ ఆ క్యాచ్‌కు షాక్ అయ్యారు. అక్కడి నుంచి కొద్దిసేపు వరకు ఆమె అందులో నుంచి కోలుకోలేదు. ఇది చూసిన నెటిజన్స్.. వదినమ్మను బాధపెట్టారు కదరా అంటూ కివీస్ ప్లేయర్లపై సీరియస్ అవుతున్నారు. మిమ్మల్ని వదిలేది లేదు.. మ్యాచ్ గెలిచి తడాఖా చూపిస్తామని కారాలు మిరియాలు నూరుతున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా.. ఈ టూ వీలర్స్‌పై జాలీగా రైడ్ చేయవచ్చు..





రోజురోజుకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో బయట అడుగుపెట్టాలంటే కచ్చితంగా స్కూటీ లేదా బైక్ ఉండాల్సిందే. లైసెన్స్ లేకుండా బైక్ నడపడం నేరమని అందరికీ తెలుసు. కానీ, ఈ టూ వీలర్స్‌కు రెండూ అవసరం లేదు. ఇంధన ఖర్చులు, డ్రైవింగ్ లైసెన్స్ అవసరం బెస్ట్ స్కూటర్లు ఇవే. .నిత్యావసరాల్లో ఇంధన ఖర్చులు భాగమయ్యాయి. ఎప్పటికప్పుడు డీజిల్, పెట్రోల్ రేట్లు విపరీతంగా పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల వారి బడ్జెట్ గతి తప్పుతోంది. అందుకే ఎలక్ట్రిక్ స్కూటర్లకు మార్కెట్లో డిమాండ్ నానాటికీ పెరిగిపోతోంది. ఇంధనంతో పనిలేకుండా విద్యుత్ ఛార్జింగ్‌తో నడిపే వెసులుబాటే ప్రజలు వీటి వైపు మొగ్గుచూపడానికి ప్రధాన కారణం. ఇక పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు తోడ్పడే ఈవీ స్కూటర్ల వాడకాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు శ్రమిస్తున్నాయి. మరి, తక్కువ ధరలోనే లైసెన్స్ అవసరం లేకుండా క్వాలిటీ బ్యాటరీ, మంచి స్పీడ్, మైలజ్, కాలుష్యరహితమైన ఈ బెస్ట్ ఈవీ స్కూటర్లపై ఓ లుక్కేయండి..పెట్రోల్ లేదా డీజిల్‌తో నడిచే టూ వీలర్స్ కంటే ఈవీ వాహనాలకు అయ్యే ఖర్చు తక్కువ. నిజానికి, 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం.. 25 కిలోమీటర్ల గరిష్ఠ వేగం, 250 వాట్ల కంటే తక్కువ శక్తి కలిగిన వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే డ్రైవ్ చేయవచ్చు. ఇక ఈ మధ్య కాలంలో మంచి రేంజ్ ఇచ్చేందుకు ఈవీ స్కూటర్లలో అధిక శక్తిగల మోటార్లను వినియోగిస్తున్నారు. అలాంటి 4 అత్యుత్తమ మోడళ్ల గురించి తెలుసుకుందాం..లోహియా ఓమా స్టార్‌దీని ప్రారంభ ధర రూ. 51,750లు.

బ్యాటరీ 3 సంవత్సరాల వారంటీ ఇస్తారు. 4.5 నుండి 5 గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఇంధన సామర్థ్యం 4.5 లీటర్లు. 70 కి.మీ రేంజ్‌తో గంటకు 25 కి.మీ వేగంతో వెళుతుంది.ఆంపియర్ రియో ఎలైట్ స్కూటర్ ధర రూ.42,999 నుంచి ప్రారంభమవుతుంది. బరువు 94 కిలోలు. వారంటీ 3 సంవత్సరాలు. థియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 60 కి.మీ. వరకు వెళుతుంది. 4-5 గంటల్లో పూర్తి ఛార్జ్ అవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 25 కి.మీ. ఎరుపు, నీలం, తెలుపు, నలుపు రంగుల్లో లభ్యమవుతుంది.

# టీమిండియాలో బిగ్ వికెట్ డౌన్?



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ దూకుడు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌లల్లో జయభేరి మోగించింది. రెండు మ్యాచ్‌లు- రెండు విజయాలతో నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసు కుంది. గ్రూప్ ఏలో రెండో స్థానంలో నిలిచింది. సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిం చింది. ఈ గ్రూప్‌లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్.. రేసు నుంచి తప్పుకొన్నాయి .బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌కు చుక్కలు చూపించిన తరువాత తన తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టబోతోంది రోహిత్ సేన. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం 2:30 గంటలకు గేమ్ మొదలవుతుంది. ఇప్పటికే ఈ రెండు జట్లూ కూడా సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. బంగ్లాదేశ్‌పై గెలిచిన తరువాత గ్రూప్ ఏలో అగ్రస్థానానికి ఎగబాకింది న్యూజిలాండ్.గ్రూప్ ఏలో తొలి రెండు అగ్ర జట్ల మధ్య మ్యాచ్ కావడం వల్ల దీనిపై అందరి దృష్టి నిలిచింది. లీగ్ దశలో భారత్-న్యూజిలాండ్ ఆడబోయే చివరి మ్యాచ్ ఇదే. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు జట్లు కూడా. ఈ గేమ్‌తోనే లీగ్ దశ కూడా ముగుస్తుంది. మంగళవారం అంటే మార్చి 4వ తేదీన తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది.ఈ మ్యాచ్‌కు టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. మడమ నొప్పితో అతను సతమతమౌతున్నాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ దగ్గరి నుంచీ అతనికి ఈ ఇబ్బంది తలెత్తింది. ఆ మ్యాచ్ కొనసాగుతున్న సమయంలోనే అర్ధాంతరంగా గ్రౌండ్‌ను వీడిన విషయం తెలిసిందే. కొంత విశ్రాంత తీసుకున్నాడు అప్పట్లో.ఈ నొప్పి ఇంకా తగ్గట్లేదని చెబుతున్నారు. పెద్దగా ప్రాధాన్యత లేని గేమ్ కావడం, ముమ్ముందు సెమీ ఫైనల్స్ ఆడాల్సి ఉన్నందున మహ్మద్ షమీకి విశ్రాంతి ఇవ్వడమే మేలు అని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అదే జరిగితే- తుది జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌కు చోటు దక్కే అవకాశాలు లేకపోలేదు.

తుదిజట్టులో- రోహిత్ శర్మ (కేప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌కు చోటు దక్కే అవకాశాలు ఉన్నాయి.

# కింగ్ కోహ్లీకి గాడ్ గిఫ్ట్



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ దూకుడు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌లల్లో జయభేరి మోగించింది. రెండు మ్యాచ్‌లు- రెండు విజయాలతో నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. గ్రూప్ ఏలో రెండో స్థానంలో నిలిచింది. సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధి ంచింది. ఈ గ్రూప్‌లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్.. రేసు నుంచి తప్పుకొన్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది భారత్. ఆరు వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్దేశించిన 228 పరుగులను 46.3 ఓవర్లలో కొట్టిఅవతల పడేసింది. శుభ్‌మన్ గిల్ నూటొక్క పరుగులతో చెలరేగిన గేమ్ అది.ఆ తరువాత తన మలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌కు చుక్కలు చూపించింది టీమిండియా. ఇక్కడా ఆరు వికెట్ల తేడాతోనే జయకేతనాన్ని ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్దేశించిన 241 పరుగులను 42.3 ఓవర్లలోనే ఊదేసింది. టీమిండియా బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ సెంచరీతో కదం తొక్కాడీ మ్యాచ్‌లో.ఇక తన తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టబోతోంది రోహిత్ సేన. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం 2:30 గంటలకు గేమ్ మొదలవుతుంది. ఇప్పటికే ఈ రెండు జట్లూ కూడా సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. బంగ్లాదేశ్‌పై గెలిచిన తరువాత గ్రూప్ ఏలో అగ్రస్థానానికి ఎగబాకింది న్యూజిలాండ్.గ్రూప్ ఏలో తొలి రెండు అగ్ర జట్ల మధ్య మ్యాచ్ కావడం వల్ల దీనిపై అందరి దృష్టి నిలిచింది. లీగ్ దశలో భారత్-న్యూజిలాండ్ ఆడబోయే చివరి మ్యాచ్ ఇదే. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు జట్లు కూడా. ఈ గేమ్‌తోనే లీగ్ దశ కూడా ముగుస్తుంది. మంగళవారం అంటే మార్చి 4వ తేదీన తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది.ఇది- విరాట్ కోహ్లీకి మరపురాని మ్యాచ్‌గా నిలిచిపోనుంది. అతని కెరీర్‌లో 300 మ్యాచ్. వన్డేల్లో ఇప్పటివరకు 299 మ్యాచ్‌లు ఆడాడీ టీమిండియా బ్యాటింగ్ మెషీన్. 58.2 సగటుతో 14,085 పరుగులు చేశాడు. 51 సెంచరీలు, 73 హాఫ్ సెంచరీలు ఇందులో ఉన్నాయి. అత్యద్భుతమైన స్ట్రైక్ రేట్‌ను కొనసాగిస్తోన్నాడు. 93.42 స్ట్రైక్ రేట్‌తో స్కోర్ బోర్డ్‌ను పరుగులు పెట్టిస్తోన్నాడు.తొలి వన్డేను ఎలాంటి దూకుడుగా ఆడాడో.. ఇప్పటికీ దాన్నే కంటిన్యూ చేస్తోన్నాడు. అదే ఎనర్జీ, స్పార్క్ ఇప్పటికీ అతనిలో కనిపిస్తోంది. అతని ఫిట్‌నెస్.. గాడ్ గిఫ్ట్‌గా చెప్పుకోవచ్చు. ఈ 300 మ్యాచ్‌లో అతను సెంచరీ చేయాలని కోరుకుంటోన్నారు అభిమానులు.

# న్యూజిలాండ్ టార్గెట్ 250..
# భారం టీమిండియా బౌలర్లపైనే..!



బౌలర్లు సమష్టిగా రాణించడం, అద్భుతమైన ఫీల్డింగ్ తోడు కావడంతో టీమిండియాను తక్కువ స్కోరుకే న్యూజిలాండ్ కట్టడి చేయగలిగింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ కివీస్ బౌలర్లు చెలరేగారు. ఆరంభంలో తక్కువ స్కోరుకే టాపార్డర్‌ను వెనక్కి పంపారు.బౌలర్లు సమష్టిగా రాణించడం, అద్భుతమైన ఫీల్డింగ్ తోడు కావడంతో టీమిండియాను తక్కువ స్కోరుకే న్యూజిలాండ్ కట్టడి చేయగలిగింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ కివీస్ బౌలర్లు చెలరేగారు. ఆరంభంలో తక్కువ స్కోరుకే టాపార్డర్‌ను వెనక్కి పంపారు. అయితే మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్ (79) , అక్షర్ పటేల్ (42) నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి టీమిండియాను తిరిగి మ్యాచ్‌లోకి తీసుకొచ్చారు. వేగంగా ఆడే క్రమంలో అయ్యర్ అవుట్ అయిన తర్వాత మ్యాచ్ గాడి తప్పింది. చివరకు టీమిండవియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది.చివర్లో హార్దిక్ పాండ్యా (45) వేగంగా ఆడడంతో భారత్ చెప్పుకోదగిన స్కోరు సాధించింది. కేఎల్ రాహుల్ (23), రవీంద్ర జడేజా (16) ఫర్వాలేదనిపించారు. శుభ్‌మన్ గిల్ (2), రోహిత్ శర్మ (15), విరాట్ కోహ్లీ (11) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. కివీస్ బౌలర్లలో హెన్రీ ఏకంగా ఐదు వికెట్లు దక్కించుకున్నాడు. జేమీసన్, రచిన్ రవీంద్ర, రోర్క్, శాంట్నర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ముఖ్యంగా న్యూజిలాండ్ ఫీల్డర్లు పట్టిన అద్భుతమైన క్యాచ్‌లు కూడా మ్యాచ్‌ను మలుపు తిప్పాయి. కోహ్లీ క్యాచ్‌ను ఫిలిప్స్, జడేజా క్యాచ్‌ను విలియమ్సన్ కళ్లు చెదిరే రీతిలో అందుకున్నారు.గ్రూప్-ఏలో భాగంగా జరుగుతున్న ఈ చివరి లీగ్ మ్యాచ్ సెమీస్‌లో ఏయే జట్లు తలపడబోతున్నాయే తేల్చేస్తుంది. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు సెమీస్‌లో ఆస్ట్రేలియాతో ఆడుతుంది. ఓడిన జట్టు దక్షిణాఫ్రికాతో సెమీస్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-ఏ నుంచి బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లు, గ్రూప్-బి నుంచి అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్ జట్లు ఇంటి దారి పట్టాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పంపిణీదారుల అభ్యర్థనతో 'మ్యాడ్ స్క్వేర్' ముందుకు..



హిట్ సినిమా 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్'ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. ఈ చిత్రానికి సంబంధించి కీలక ప్రకటన వచ్చింది. మార్చి 29న విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు.'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, "మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. 'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చితం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూరిగా కోరుకుంటున్నాను. ఈ వేసవికి నవ్వుల పండుగ రాబోతుంది." అన్నారు. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ.. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. రెబా జాన్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. కె.వి. అనుదీప్, ప్రియాంక జవాల్కర్ తదితరులు కీలక పాత్రలలో అలరించనున్నారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక నిర్మిస్తున్నారు.

# అమ్మాయిలకు మెసేజ్‌లు.. వివరణ ఇచ్చిన హీరో



అమ్మాయిలను ఆకర్షించేలా నటుడు మాధవన్ మెసేజ్‌లు చేస్తుంటారని, ఆన్‌లైన్ వేదికగా యువతులకు మాత్రమే సందేశాలు పంపుతారంటూ ఎన్నో రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది.అమ్మాయిలను ఆకర్షించేలా నటుడు మాధవన్ మెసేజ్‌లు చేస్తుంటారని, ఆన్‌లైన్ వేదికగా యువతులకు మాత్రమే సందేశాలు పంపుతారంటూ ఎన్నో రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఆయన క్లారిటీ ఇచ్చారు. అవన్నీ అసత్యాలు మాత్రమేనని తాజాగా ఓ కార్యక్రమంలో చెప్పారు. ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణమైన సంఘటన గురించి వెల్లడించారు"నేను సోషల్ మీడియాలో తక్కువగా కనిపిస్తా. అభిమానులకు కూడా త్వరగా రిప్లైలు ఇవ్వను. కొంతకాలం క్రితం ఇన్‌స్టాలో నాకొక అమ్మాయి సందేశం పంపించింది. నేను నటించిన ఓ సినిమా గురించి ఆమె వివరణాత్మకంగా మెసేజ్ చేసింది. "సర్ మీరంటే నాకెంతో ఇష్టం. మీరు నటించిన ఆ సినిమా చూశాను. ఇది నాకెంతో ఇచ్చింది. మీరు అద్భుతమైన నటుడు అందులో సందేహం లేదు. ఇందులో మీ నటన చాలా బాగుంది. మీరు నాలో ఎంతో స్ఫూర్తి నింపారు" అని పేర్కొంటూ ముద్దులు, హార్ట్ ఎమోజీలు జత చేసింది.ఆమె అంతలా అభిమానం చూపించినప్పుడు స్పందించకపోతే బాగోదు కనుక నేను కూడా 'థాంక్యూ సో మచ్. గాడ్ బ్లెస్ యు' అని రిప్లై ఇచ్చాను. ఆ యువతి.. తన పోస్ట్‌లోని సగం (ముద్దు, హార్ట్ ఎమోజీలు- నా పోస్ట్‌ని కలిసి స్క్రీన్ షాట్ తీసుకుని సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. మాధవన్ నాకు సందేశం పంపారని షేర్ చేసింది. అది చూసిన చాలా మంది నేను ఆమెకు ముద్దు, హార్ట్ ఎమోజీలు పంపించానని అనుకున్నారు. యువతలను మభ్యపెట్టేలా సందేశాలు పంపుతానని మాట్లాడుకున్నారు. ఆ సంఘటన తర్వాత సోషల్‌మీడియా వాడకం విషయంలో ఎంతో క్లారిటీతో ఉంటున్నా" అని మాధవన్ తెలిపారు.

## మరోసారి బిపాసా దంపతులపై ఫైర్ అయిన సింగర్



బిపాసా బసు, కరణ్ గ్రోవర్ ప్రధాన పాత్రలో నటించిన 'డేంజరస్' వెబ్ సిరీస్‌కు నేను నిర్మాతగా వ్యవహరించా. అప్పటివరకూ మ్యూజిక్ రంగంలో మంచి పేరు తెచ్చుకున్న నాకు.. నిర్మాతగా మారాలనిపించింది. విక్రమ్ భట్‌ను సంప్రదించి ఒక కథ రాయించుకున్నా. దర్శకుడిగా భూషణ్ పటేల్‌ను ఎంపిక చేసుకున్నా. ఈ సిరీస్‌ను రూ.4 కోట్లలో చిత్రీకరించాలని బడ్జెట్ పెట్టుకున్నాం. బిపాసా దంపతుల వల్ల రూ.14 కోట్లకు పైగా ఖర్చు పెట్టాల్సి వచ్చింది. షూట్ కోసం లండన్ వెళ్లాం. అక్కడ వారిద్దరూ ఎన్నో నాటకాలాడారు. ఒక రోజు ఆమెకు ఒంట్లో బాగోదు. మరో రోజు ఆయనకు ఒంట్లో బాగోదు. అలా, షూట్ చాలారోజులు వాయిదా వేస్తూ వచ్చాం. నిజ జీవితంలో భార్యభర్తలు కనుక.. సిరీస్ కోసం ముద్దు సన్నివేశాల్లో యాక్ట్ చేస్తారనుకున్నాం. కానీ, ఆమె అలా కాదు. నేను ఇది చేయను, అది చేయనంటూ కండీషన్స్ పెట్టేది. వాళ్ల ప్రవర్తన చూసి నిర్మాణ రంగంలోకి ఎందుకు వచ్చానా అని బాధపడ్డా.

# తండేల్ సందడి ఎప్పుడంటే



నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'తండేల్' శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు వేటకు వెళ్లి, పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు దర్శకుడు చందూ మొండేటి. సాయిపల్లవి కథానాయిక. ఫిబ్రవరి 7న విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి నాగచైతన్య కెరీర్‌లోనే మంచి కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్ ఎక్స్ వేదికగా తెలియజేసింది. కథ: రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) మత్స్యకారులు కుటుంబానికి చెందిన వారు. చిన్నప్పటి నుంచి ఒకరంటే ఒకరికి ప్రాణం. సముద్రంలో చేపలు పట్టడం రాజు జీవనాధారం. తొమ్మిది నెలలు సముద్రంలో ఉంటే, మూడు నెలలు ఊర్లో ఉంటాడు. ఆ తొమ్మిది నెలలు రాజు, సత్య ఒకరికోసం ఒకరు విరహవేదనతో రగిలిపోతుంటారు. ఫోన్‌లో మాట్లాడే ఒక్క రోజు కోసం నెలంతా ఎదురు చూస్తుంటారు. ఈ దూరం భరించలేని సత్య, వేటకు వెళ్తే ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో అనే భయంతో ఇక ముందు వేటకు వెళ్లవద్దని, ఊళ్లోనే ఉండి ఏదైనా పని చూసుకోమని చెబుతుంది. అలాగే అని మాటిచ్చిన రాజు, మళ్లీ సముద్రంలోకి వేటకు వెళ్లిపోతాడు. దాంతో రాజుపై అలకతో అతనికి దూరమవుతుంది.

# నాకు సంబంధం లేదు.. కాస్త అప్రమత్తంగా ఉండండి



బాలీవుడ్ హీరోయిన్ విద్యాబాలన్‌కు సంబంధించిన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియోలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఎలర్ట్ మెసేజ్ వదిలారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అవన్నీ ఏఐ టెక్నాలజీతో క్రియేట్ చేసిన డీప్ ఫేక్ వీడియోలని నెటిజన్లు అప్రమత్తగా ఉండాలని తెలిపారు."సోషల్‌మీడియావాట్సాప్ గ్రూపుల్లో ఈ మధ్యకాలంలో నాకు సంబంధించిన పలు వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే, అవన్నీ ఏఐ జనరేటెడ్‌వి. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ వీడియోలను సృష్టించడం, వైరల్ చేయడంలో నా ప్రమేయం లేదు. అందులోని కంటెంట్‌ను కూడా నేను ఏమాత్రం అంగీకరించను. కాబట్టి, సోషల్ మీడియాలో వీడియోలు షేర్ చేసే ముందు దయచేసి వాటి గురించి పూర్తి సమాచారం తెలుసుకోండి. ఏఐ జనరేటెడ్ కంటెంట్ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా ఉండండి" అని విద్యా బాలన్ పేర్కొన్నారు.

# సినీ ప్రియులకు కిరణ్ అబ్బవరం గిఫ్ట్



సినీ ప్రియులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు నటుడు కిరణ్ అబ్బవరం ఆయన నటించిన కొత్త చిత్రం 'దిల్‌రూబా' కథేంటో చెబితే సినిమాలో తాను వాడిన బైక్‌ను బహుమతిగా ఇస్తానని ప్రకటించారుసినీ ప్రియులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు నటుడు కిరణ్ అబ్బవరం ఆయన నటించిన కొత్త చిత్రం 'దిల్‌రూబా' కథేంటో చెబితే సినిమాలో తాను వాడిన బైక్‌ను బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అది అంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. ఈ మేరకు ఆ బైక్‌ను చూపిస్తూ నేడు ప్రత్యేక వీడియో షేర్ చేశారు. "కోపం, ప్రేమల సమ్మేళనంగా తెరకెక్కిన చిత్రమే 'దిల్ రూబా'. ఈ బైక్ అంటే నాకెంతో ఇష్టం. మా ఆర్ట్ డైరెక్టర్ ఎంతో శ్రమించి సినిమా కోసం దీనిని తయారు చేశారు. మార్కెట్‌లో ఇది మీకు ఎక్కడా దొరకదు. అందుకే దీనిని మీకు బహుమతిగా ఇచ్చేయాలనుకుంటున్నా. ఈ బైక్‌ను మీ సొంతం చేసుకోవడానికి మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ఇప్పటివరకూ విడుదలైన మా సినిమా పాటలు, వీడియోలు, ప్రమోషన్స్‌లో మేము మాట్లాడిన విషయాలను ఆధారంగా చేసుకుని కథ ఏమిటనేది మీరు ఆలోచించి చెప్పాలి. క్రియేటివ్‌గా చెప్పిన వాళ్లకు ఈ బైక్ బహుమతిగా ఇస్తా. ఈ బైక్ గెలుచుకున్న వ్యక్తితో ఫస్ట్ డే ఫస్ట్‌షోకు వెళ్తా" అని కిరణ్ చెప్పారు. విశ్వకరుణ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. రుక్సర్ ధిల్లాన్ కథానాయిక. మార్చి 14న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# అట్లీతో సినిమా.. అదే సమస్య



అల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. త్వరలో అఫీషియల్‌గా ఈ విషయం బయటకు రానుందని కూడా టక్ నడుస్తోంది.అట్లీతో సినిమా.. అదే సమస్యఅల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. త్వరలో అఫీషియల్‌గా ఈ విషయం బయటకు రానుందని కూడా టక్ నడుస్తోంది. వీరిద్దరి కలయిక అంచనాలు భారీగా ఉంటాయి. ప్రస్తుతం అట్లీ వరుస హిట్‌లతో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే.. అట్లీతో ఓ సమస్య వుంది. ఈ మధ్యన ఆయన రెమ్యునరేషన్ రూ.100 కోట్లకు పెంచేశారు. ఇది చూసి బడా నిర్మాతలే వెనక్కు తగ్గుతున్నారు. 'జవాన్' సినిమా తరవాత అట్లీ రేంజ్ మారింది.పుష్ప సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ కూడా జాతీయ స్థాయిని దాటుకుపోయింది. ఆయన కూడా రూ. 150 కోట్లు రెమ్యునరేషన్‌లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. ఈ సినిమా గీతా ఆర్ట్స్‌లో చేసినా పారితోషికం అయితే ఇవ్వాల్సిందే. అంటే దర్శకుడుకీ, హీరోకీ రూ.250 కోట్లు అయిపోతుంది. బన్నీ మార్కెట్ ఉంద కాబట్టి, ఆమాత్రం ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్దంగానే ఉంటారు. అయితే అట్లీ రూ.100 కోట్లు ఇచ్చే స్థాయి ఉందా? అన్నది ప్రశ్న. అట్లీకి అంత ఇవ్వలేకే.. తమిళ నిర్మాతలు సైడ్ అయిపోతున్నారు. ఇప్పుడు బన్నీ అట్లీ ప్రాజెక్ట్ ఎవరు తీసుకున్నా.. పారితోషికం దగ్గరే ఇష్యూ వస్తుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861